17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 01 అక్టోబర్ 2024 | పేజీలు 14

# జ్యువెలర్స్ షాపులో చోరీ..

**– 290 గ్రాముల బంగారు, కిలో వెండి అపహరణ**



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల పవిత్ర జ్యువెలర్స్ షాప్ లో ఆదివారంరాత్రి చోరీ జరిగినట్లు సోమవారం ఆ షాపు యజమాని రామాచారి తెలిపారు. కదిరి– హిందూపురం మెయిన్ రహదారి లో ఉన్న తన షాపుకు, ఆనుకుని ఉందని, కిటికీ గ్రిల్స్ తొలగించి, తన బంగారు షాపుకు చెందిన రూముకు రంధ్రం వేసి, ఇనుప పెట్టి లో ఉన్న 290 గ్రాముల బంగారం, కిలో వెండి ఉంచానని, ఇనప పెట్టిన పగలగొట్టి చోరీ చేసినట్లు ఆయన వాపోయారు. షాప్ నందు చోరీ జరిగిన విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు సంఘటన చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్ రప్పించి చోరీకి సంబంధించి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. సమీపంలో ఉన్న సీ,సీ కెమెరాలు ద్వారా విషయాలు రాబడు తున్నట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల విలువ గల బంగారు, వెండి తీసుకెళ్లడంతో యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

– ఆఘమేఘాలపై సంఘటన స్థలానికి విచ్చేసిన ఎస్పి

– భద్రతా చర్యలు ఏర్పాటు చేసిన పోలీసులు





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని దండువారిపల్లిలో తన స్థల విషయంపై న్యాయం చేయాలని కోరుతూ దస్తగిరి అనే వ్యక్తి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెట్రోలు వంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి భార్యతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన దస్తగిరి కార్యాలయంలోకి ప్రవేశించే మార్గంలో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించాడు. అక్కడ ఉన్న పోలీసులు అతడిని వారించి ప్రక్కనికి తీసుకువెళ్లి శరీరంపై నీళ్లు పోశారు. విషయం తెలుసుకున్న జిల్లా డిఆర్ఓ కొండయ్య బాధితుడు వద్దకు వెళ్లి ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించడానికి గల కారణాలను తెలుసుకున్నారు.

మిగతా 2లో

### మద్యం ప్రియులకు

# ఇక పండుగే పండుగ!!

– వైసిపి నాసిరకం మద్యం స్థానంలో క్వాలిటీ మద్యం – రూ. 99కే అన్ని రకాల బ్రాండ్ల మద్యం..

– 180 ఎం.ఎల్ బాటిళ్లలో అందుబాటులోకి –జిల్లాలో 166 మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ..

– రూ. రెండు లక్షలు చెల్లించి ఎవరైనా డ్రా లో దుకాణం పొందే సదుపాయం..

**ధర్మవరం మేజర్ న్యూస్:** మందు బాబులకు ఇక పండుగ. ఇకపై క్వాలిటీ మందు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురానుంది. అడ్డుగోలు ధరల బాధ లేదు... నాసిరకం బ్రాండ్లు అనే ఊసే ఉండదు... ఏ బ్రాండ్ కావాలంటే ఆ బ్రాండ్ ఖరీదైన బ్రాండ్లు తాగలేం అనే బాధ లేకుండా అందరికీ అన్ని రకాల బ్రాండ్ల మందు అది కూడా 180 ఎమ్ ఎల్ రూ.99కే అందు బాటులోకి తీసుకురానుంది. కూటమి ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం అక్టోబర్ నుంచి కొత్త మద్యం పాలసీ కింద ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కీలక నిర్ణయం తీసు కున్న సంగతి తెలిసిందే. మందుబాబు లకు గత వైసిపి





ప్రభుత్వం తెచ్చిన నాసిరకం బ్రాండ్లను తొలగించి నాణ్యమైన మందును అందుబాటు లోకి తేవాలని నిర్ణయించారు. ఇకపై ప్రభుత్వం దుకాణాల స్థానంలో అన్ని ప్రైవేటు మద్యం షాపులే రానున్నాయి. రూ రెండు లక్షలు ఫీజు చెల్లించి ఎవరైనా దుకాణం ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది కొత్త పాలసీ కింద జిల్లాలో 166 షాపులు ఏర్పాటు కానున్నాయి.

**సగానికి సగం తగ్గినట్లే....**

జిల్లాలో మందుబాబులకు ఐదేళ్ల నరకానికి త్వరలో విముక్తి లభించబోతోంది. మందు తాగాలని నోట్లోకి పోసుకుంటేనే దారుణమైన వాసన వచ్చేదని ఇన్నాళ్లుగా మద్యం ప్రియులు పడే బాధలకు అక్టోబర్ నుంచి ఫుల్ స్టాప్ పడబోతోంది. గత వైసిపి ప్రభుత్వం బలవంతంగా అంటగట్టిన మందును తాగక్కర్లేకుండా

మిగతా 4లో

### పెద్దారెడ్డికి మానవత్వం

# ఇప్పుడు గుర్తుకు వచ్చిందా.?

– ఐదేళ్లపాటు పొట్టి రవిని జిల్లా బహిష్కరించినప్పుడు మానవత్వం ఎక్కడికెళ్ళింది..

– తాడిపత్రి కౌన్సిలర్ మల్లికార్జున..

**అనంతపురం మేజర్ న్యూస్ :** పెద్దా రెడ్డి ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత మానవత్వం గుర్తుకు వచ్చిందా అంటూ తాడిపత్రి 30 వార్డు కౌన్సిలర్ మల్లికార్జున డిమాండ్ చేశారు. కనీసం కొన్నాళ్లపాటు తాడిపత్రి కి రాకుండా ఉండలేని నువ్వు ఐదేళ్లపాటు తమ పొట్టి రవిని తాడిపత్రికి రాకుండా ఎందుకు అడ్డుకు న్నావ్ అంటూ ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను చెప్పిన మాటలను మరిచిపోయావా అంటూ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిన గెలిచిన తాను ఫ్యాక్షన్ చేసి తీరుతానని చెప్పిన నువ్వు జిల్లా ఎస్పీ దగ్గరకు వెళ్లి తనను రానివ్వ లేదంటూ మొరపెట్టుకోవడం నీచాతి నీచమని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లపాటు ఇప్పుడు గుర్తుకు వచ్చిన మానవత్వం ఎక్కడికి వెళ్లిందంటూ ప్రశ్నించారు. ఇసుక గురించి మట్కా బెట్టింగ్ గురించి మాట్లాడుతున్న నీవు గత ఐదేళ్ల కాలంలో నీ అనుచరులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ లేదా అంటూ ప్రశ్నించారు. తాడపత్రి ని సర్వనాశనం చేసేందుకు తాడిపత్రిలో ఫ్యాక్షన్ లేపేందుకు వచ్చి ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిని గొడవలు కక్షలతో నాశనం చేసేందుకు వస్తున్నావా అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేవలం తన స్వార్ధ రాజకీయాల కోసం తాడిపత్రిని నాశనం చేసి ఇప్పుడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పొట్టి రవిని జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటికాడ ఉంటే అప్పటి డీఎస్పీ చైతన్యను అడ్డుపెట్టుకొని జిల్లా సరిహద్దు నుంచి చిక్బలాపూర్ కు తరలించింది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. తాను కూడా జిల్లా ఎస్పీని కలిసి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకుండా తాను స్వయంగా కలుస్తానని తెలిపాడు. తాడిపత్రిలోకి రానివ్వకుండా అడ్డుకునేది తామేనట్టు స్పష్టం చేశారు. తాడిపత్రిలో మళ్లీ రగడలు పెట్టుకు నేందుకు ప్రశాంత వాతావరణంలో నుంచి కక్షల వరకు తీసుకెళ్లేందుకే ఆయన మళ్లీ తాడిపత్రిలోకి రావాలని చూస్తున్నాడని అతనిని ప్రతి ఒక్కరూ అడ్డుకుంటారని స్పష్టం చేశారు. సాయి లాజిస్టిక్ పేరుతో ఇసుకను మట్టిని దోపిడీ చేసిన నువ్వు ఇప్పుడు నీతులు మాట్లాడడం సబబు కాదని హెచ్చరించారు. తనను అడ్డుకుంటున్నారంటూ చెప్పడం నిజంగా నీకు తగదని హెచ్చరించారు.



### ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓ వర్సెస్ స్వీపర్లు

# మాటల యుద్ధం

– చెప్పలేని మాటలతో రోగుల ముందే బాహాబాహి

– ఆసుపత్రి గౌరవాన్ని దిగజార్చుతున్న వైనం

– పట్టించుకోని ఉన్నతాధికారులు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల ముందే ఎఫ్ఎన్ఓ వర్సెస్ స్లీపర్లు బాహాబాహీ కి దిగారు. ఆదివారం రాత్రి చెప్పలేని మాటలతో రోగుల ముందే అత్యంత నీచంగా మాట్లాడుకుని ఆసుపత్రి గౌరవాన్ని దిగజార్చుతో వారి వ్యవహారం ఉండడంతో రోగులు సైతం వారిని చీదరించుకుంటున్నారు. ఈ అంశానికి సంబంధించి పంచాయతీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిన వారు కేవలం టూతూ మంత్రంగా వారిపై చర్యలు తీసుకోవడంతో ఇలాంటి వ్యవహారం రోజువారి తంతుగా మారింది. కనీస గౌరవం లేకుండా ఆసుపత్రి గౌరవాన్ని దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర

మిగతా 2లో

# పింఛన్లు ఇంటి వద్దనే అందాలి..

## – అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అక్టోబర్ 1వ తేదీన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తోందన్నారు. మంగళవారం రోజు జరగబోయే పింఛన్ల పంపిణీలో మొత్తం సచివాలయ సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇంటి వద్దకే వెళ్లి ఉదయాన్నే పింఛన్ అందించాలని సూచించారు. పార్టీ శ్రేణులు అంతా తమ డివిజన్ల పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఇప్పటి వరకు వరుసగా మూడు సార్లు తొలి రెండు రోజుల్లోనే 100 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు అదనపు సీట్లు కేటాయించాలి

## – రెండు జిల్లాలకు వేర్వేరు డీసీవోలను నియమించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లాలో ఉన్న ఆరు అంబేద్కర్ గురుకుల పాఠశాలకు అదనపు సీట్లు కేటాయించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని సత్యసాయి జిల్లా అప్పా కమిటి సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దెలచెరువు వెంకి సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్ర సోసైటి కార్యదర్శి, సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను కోరారు. గత నెలలో సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 212 అదనపు సీట్ల భర్తీకి తొలుత నోటిఫికేషన్‌ను డీసీవో ప్రకటించి, వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకున్నారన్నారు. అడిగితే సత్యసాయి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. సీట్లు ఇచ్చి ఉంటే 212 మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య, వసతి లభించేదన్నారు. ఈ విషయంపై రాష్ట్ర సోసైటి కార్యదర్శి, సత్యసాయి జిల్లా కలెక్టర్ స్పందించి సత్యసాయి జిల్లాకు అదనపు సీట్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా రెండు జిల్లాలు అనంత,సత్యసాయి జిల్లాలకు ఒకే డీసీవో కేటాయించడంతో సత్యసాయి పాఠశాలల్లో ఏదైనా సమస్య వచ్చిన, అభివృద్ధి పనులు పరిశీలించాలన్న అనంతపురము జిల్లా కేంద్రం రావాలంటే చాలా ఆలస్యమవుతుం దన్నారు. వీటి అన్ని అన్నింటిని గుర్తించి రాష్ట్ర గురుకుల సోసైటి సెక్రటరి స్పందించి అనంతపురము, సత్యసాయి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు వేర్వేరుగా డీసీవోలను నియమించాలని అప్పకమిటి సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దెలచెరువు వెంకీ కోరారు.

# హక్కులపై అవగాహన ఉండాలి : తహశీల్దార్



తనకల్లు, మేజర్ న్యూస్: పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్క రించుకొని సోమవారం మండల పరిధిలోని చీకటిమాని పల్లి ఎస్సీ కాలనీలో తహశీల్దార్ శోభా సువర్ణమ్మ, ఎస్ఐ గోపి ఆధ్వ ర్యంలో కాలనీ వాసు లను సమావేశపరిచి తమ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా తహసి ల్దార్ శోభా సువర్ణము మాట్లాడుతూ నిమ్న జాతర వారిని కించప రిచినట్లు మాట్లాడితే చట్టం ప్రకారం శిక్ష అర్హులవు తారన్నారు. ముఖ్యంగా యువత చట్టాలపై అవగాహన కలిగి తమ అభ్యు న్నతికి ముందుకు తమ జాతి ఔన్న త్యాన్ని చాటుకోవాల న్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన యాడికి క్రీడాకారులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం విజన్ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. క్రీడాకారులు కె జ్యోతి బ్యాడ్మింటన్ అండర్ –17 విభాగం నందు తాలూకా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు, బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో యన్.మహమ్మద్, రుత్విక్ అండర్ – 17 నందు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వాలీ బాల్ అండర్ – 17 విభాగం నందు బి. త్రిషిత, బి.రాజవర్ధన్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం యాడికి మండలం గర్వించదగ్గ విషయ మని విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను విజన్ విద్యాసంస్థల బృందం అమర్,శేఖర్, రాయుడు, కోటి, దాదా, ధను, ఓంకార్, లత, లక్ష్మి, నాజియా, పుష్ప, మీనా, విమల, దివ్య, గౌరీ, వర్షిణి, రంగ స్వామితో పాటు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓ వర్సెస్ స్వీపర్లు మాటల యుద్ధం

**మొదటి పేజీ తరువాయి**

స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు దిగజారి పోతున్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని రోగులు వారి సహాయకులు కోరుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులు సిబ్బంది వారి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారు అనుకున్న వ్యవహారమే కొనసాగుతోందంటూ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్ ఎన్ ఓల ఇష్టానుసారమైన విధుల నేపథ్యంలో వారు అందరిని అత్యంత నీచమైన వ్యాఖ్యలతో విరుచుకుపడుతున్నారంటూ విమర్శిస్తున్నారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శ్రీ సత్యసాయి కలెక్టర్ కార్యాలయంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా బాధితుడు దస్తగిరి మాట్లాడుతూ గ్రామంలోని తన ఇంటి పక్కన కల స్థలాన్ని తన సమీప బంధువులు ఆక్రమించారని, ఈ విషయంపై పలుమార్లు తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ స్పందించడం లేదని వాపోయారు. వీఆర్వో నుంచి తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయం చుట్టూ పదుల సంఖ్యలో తిరిగి విసిగి వేసారి పోయానని, గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు అండతో తన స్థలాన్ని ఆక్రమించారని దస్తగిరి పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన డిఆర్ఓ కొండయ్య పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, తహసిల్దార్ అనుపమ లు వెంటనే ఇక్కడికి రావాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. అధికారులు వచ్చేలోపు దస్తగిరికి పోలీసులు స్నానం చేయించి దుస్తులను మార్పించారు. డిఆర్ఓ కొండయ్య ఆదేశాల మేరకు అక్కడికి చేరుకున్న తహసిల్దార్ అనుపమ బాధితుడు దస్తగిరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మహత్యాయత్నం ప్రయత్నాలు చేసి తమను భయపెట్టాలంటే భయపడమని, తమ వద్దకు వచ్చి సమస్యను చెప్పుకొని పరిష్కరించుకోవాలని ఆగ్రహంగా మాట్లాడగా బాధితుడు అదే స్థాయిలో అధికారులపై విరుచుకుపడ్డాడు. పదుల సంఖ్యలో వీఆర్వో చుట్టూ, మీ కార్యాలయం చుట్టూ తిరిగితే పట్టించుకోకుండా ఇప్పుడు వచ్చి ఆగ్రహం వ్యక్తం చేయడంపై దస్తగిరి ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుడి సమస్యను పరిష్కరించాలని డిఆర్ఓ కొండయ్య అధికారులను ఆదేశించారు. దస్తగిరి అనే వ్యక్తి కలెక్టర్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడని విషయం తెలుసుకున్న ఎస్పీ రత్న సంఘటన స్థలానికి వెంటనే చేరుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలోకి ప్రవేశించే మార్గాన్ని తనిఖీ చేసి భద్రతను పర్యవేక్షించారు. కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలును పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో సంఘటనపై కాసేపు మాట్లాడారు. అనంతరం ఎస్పీ రత్న కలెక్టర్ కార్యాలయం లోకి ప్రవేశించే మార్గంలో భద్రత ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేయడానికి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలకు పంపాలని, వెంటనే గేటు వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో పోలీసులు వెంటనే అక్కడ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు.

# మోడరన్ పెంటాథ్లన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బుక్కపట్నం క్రీడాకారులు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీ వేరిడీయిన్ స్కూల్ అనంతపురం లో జరిగిన మోడరన్ . పెంటాథ్ల న్ ఈవెంట్ లో , బుక్కపట్నం బాలురు ఉన్నత పాఠశాల క్రీడాకారులు అండర్ –17 విభాగంలో ధనుంజయ పదవ తరగతి, రామ్ చరణ్ తేజ్, పదవ తరగతి అండర్ –19 విభాగంలో గోవర్ధన్ పదవ తరగతి , మంజునాథ్ , పదవ తరగతి. లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఎంపికైన క్రీడాకారులు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి. బి .నాగరాజు తెలియజేశారు .బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ మరియు కార్యక్రమంలో భాష, వర ప్రసాద్ , , పాఠశాల సిబ్బంది షూటింగు బాల్ అసోసియేషన్ సెక్రటరీ.పూల ప్రసాద్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా సాకే వెంకటేష్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పెద్దన్న ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కోశాధికారిగా వెంకటేశును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం శ్రీ సత్యసా యి జిల్లా సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాకే వెంకటేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, కార్మిక సంఘం నియమ నిబంధనలతో కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. ఫిరంగి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత ఆంజనేయులు, నారాయణ పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శరత్ చంద్ర



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నూతన ఎస్సైగా శరత్ చంద్ర సోమవారం తన బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం వీఆర్ నుండి శింగనమల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి,బద్రతల పరిరక్షణలో మండల ప్రజలు తనకు సహకరించాలనీ కోరారు. మండల ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తమకు నిర్భయంగా తెలపవచ్చని తెలియజేశారు.

# నగర మేయర్‌ను కలిసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర్ మేయర్ మొహమ్మద్ వసీం సలీం ను నగరపాలక సంస్థలు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల బాధ్యత అత్యంత కీలకమని వారు తమ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.



# బాణాసంచా నిల్వ చేసిన స్థావరాలపై దాడి

## – రూ. 2.28 లక్షల టపాసులు స్వాధీనం

తనకల్లు ,మేజర్ న్యూస్ :రాబడిన పక్క సమాచారం మేరకు ఎస్ఐ గోపి తన సిబ్బంది సోమవారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సమీపాన అక్రమంగా నిల్వ ఉంచి, ఎటువంటి లైసెన్సు లేని బాణ సంచా స్థావరంపై దాడి నిర్వహించి, ఒక వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిం దని ఎస్ఐ తెలిపారు. సదరు వ్యక్తి నుంచి రూ. 2,28,590 రూపాయల విలు వగల బాణసంచా స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి అండర్ 14, 17, 19 పెంటాథిలిన్ నేట్ బాల్ పెన్సింగ్ పోటీలకు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో చదువుతున్న బాలికలు ఎంపికైయినట్లు హైస్కూల్ హెచ్ యం ఉషారాణి సోమవారం విలేకరులకు తెలిపారు. అనంతపురంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జల్లా స్థాయిలో పెంటాథిలిన్ అండర్ 17లో పెట్టె. స్వాతి పదవ తరగతి, నేట్ బాల్ అండర్ 17లో వి.సింధూ, పెన్సింగ్ అండర్ 19లో జి.ఆభివర్ణిత, కె మహిత, పదవతరగతి పెన్సింగ్ అండర్ 17లో వి.కళ్యాణి, పదవతరగతి బానుప్రియ, తొమ్మిదవతరగతి పెన్సింగ్ అండర్ 14లో యస్.అశా, సి విశాలి, ఏడవతరగతి విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన బాలిక విద్యార్థులను హెచ్ఎంతో పాటు అధ్యాపకులు సరోజ, శకుంతల, శ్యామల తదితరులు అభినందించారు.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం గుంతకల్లు పట్టణ, మండల పరిధిలోని అన్ని అంగన్వాడి సెంటర్స్ లో పోషకాహార మాస ఉత్సవాలు ముగింపు కార్యక్రమము జరిగినది. అందులో భాగంగా శ్రీలంక కాలనీ యందు బాల్య ఆరంభ దశ గురించి చెప్పడం జరిగింది. అలాగే ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వరకు బాలురు, బాలికల సంరక్షణ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు, ఆయా ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్ రేష్మ కణం పాల్గొన్నారు.

## చదువుకున్న 'బడి రుణం తీర్చుకుందాం'..

**-సహాయం చేసిన పూర్వ విద్యార్థులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1984-85 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా క్రీడా మైదానంలో క్రీడాకారుల ఆడుకోవడానికి ఏ విధమైనటువంటి అడ్డంకులు లేకుండా ఉండడం కోసం రూ.25వేలు విలువ గల ఐరన్ ఫెన్సింగ్ వేయించడం జరిగినది. పూర్వ విద్యార్థులు చేసిన సహాయం వలన స్కూలుకు గాని గ్రౌండ్ నందు ఏ విధమైనటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే పశువులు రాకుండా ఉండడానికి వీలుగా, చక్కగా ఆడుకోవడానికి మంచి సౌకర్యం కల్పించారు. విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు రుణం తీసుకున్నందుకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్కూల్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. అలాగే కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ప్రస్తుతం నేమకల్లు ప్రధానోపాధ్యాయులు పుట్లూరు శ్రీనివాస్ రెడ్డి చదువుకున్న పాఠశాలకు రావడం జరిగింది. వారుపాఠశాలకు పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. పాఠశాలకు సహాయం చేసినందుకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులకు స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన సదస్సు

**-పాల్గొన్న తహసిల్దార్ షర్మిల, ఎస్ఐ శివ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీ నందు సోమవారం తహసిల్దార్ షర్మిల, ఎస్సై శివ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పౌర హక్కుల మీద ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరచుకోవాలని అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని అలాంటి బాల్యవివాహాలు చేసిన వారికి చట్టరీత్యా చర్యలు చేపడతామని తెలిపారు. వీఆర్వో ఎర్రి స్వామి, టిడిపి నాయకులు శ్రీరాములు, సూరి, తిప్పేస్వామి, బైనే నారాయణస్వామి కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ఛెస్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విజయవాడలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ, సెప్టెంబరు 29, 2024 ఆంధ్రా చెస్ అసోసియేషన్ కొత్త జనరల్ బాడీ ఎన్నికైంది. 2024 నుండి 2027 వరకు కొత్త పదవీకాలానికి నాంది పలికింది. విజయవాడలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పరిశీలకుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. (ఎస్ఎపి) మరియు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) కొత్తగా ఎన్నికైన సంస్థ తమ పదవీ కాలంలో చెస్ సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించడం మరియు రాష్ట్రవ్యాప్తంగా ఆటను ప్రోత్సహించడం బాధ్యత వహిస్తుంది. ఎన్నికైన సభ్యుల్లో గుంతకల్‌కు చెందిన నాగార్జున కర్ణాటకం ఆంధ్రా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. నాగార్జున తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, "నాపై నమ్మకం ఉంచి, నన్ను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్‌కు ధన్య వాదాలు. ఆంధ్రప్రదేశ్‌లో చెస్‌ను ఉన్నత స్థాయికి తీసుకురావడానికి జట్టుతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను" అని అన్నారు. కొత్తగా ఎన్నుకోబడిన మొత్తం సంస్థ కొత్త శక్తిని తీసుకురావాలని మరియు ప్రాంతం అంతటా చెస్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు. పరిశీలకుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన సంస్థ తమ పదవీ కాలంలో చెస్ సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించడం మరియు రాష్ట్రవ్యాప్తంగా ఆటను ప్రోత్సహించడం బాధ్యత వహిస్తుంది. కొత్తగా ఎన్నుకోబడిన మొత్తం సంస్థ కొత్త శక్తిని తీసుకురావాలని మరియు ప్రాంతం అంతటా చెస్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెట్టాలని భావిస్తున్నారు.

## సభ్యత్వ నమోదును విస్తృతం చేయాలి

**-శిక్షణ కార్యక్రమంలో తెదేపా నాయకుల పిలుపు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్యవేక్షణలో పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతం చేసి నియోజకవర్గంలో తెదేపా నీ మరింత బలోపేతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు విజయభాస్కర్, వెంకటేశులు, మారయ్య, మురళి, ప్రసాద్ తెలిపారు. స్థానిక తొగట వీర క్షత్రియ కళ్యాణమండపంలో సోమవారం తెదేపా సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్, బెలుగుప్ప, కూడేరు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెదేపా నీ మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరూ తమ సభ్యత్వాన్ని రూ.100లు చెల్లించి తిరిగి పునరుద్ధరించుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, ఉరవకొండ మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, కండక్టర్ తిమ్మప్ప, ప్యారం కేశవానంద, నెట్టెం రాంబాబు, మాజీ ఎంపీపీ సుంకర రత్నమ్మ, పెంచల పాడు దేవేంద్ర, బెలుగుప్ప తిప్పయ్య, పాల్తూరు మారయ్య, కుమారస్వామి, మాజీ ఎంపిటిసి సుంకన్న, తాజుద్దీన్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మోపిడి రాజగోపాల్,మాజీ ఎంపీటీసీ నాగన్న, చాబాల ఎర్రి స్వామి, చల్లా భగవాన్, మనీ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, వేల్పుల వాసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో డ్రైనేజ్ పూడికతీత పనులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో గత కొద్దికాలంగా పూడుకుపోయిన మురికి కాలువలలో గత మూడు రోజుల నుంచి స్థానిక గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి ఆధ్వర్యంలో పూడికతీత పనులు జరుగుతున్నాయి.

## వరద బాధితులకు సాయం అందజేత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విలువలబడుల విద్యార్థులు సేకరించిన 17వేల రూపాయల చెక్కును కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి అందించమని కేరళ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వి.కె. రామచంద్రన్‌కి అనంతపురంలో ఆదివారం అందించినట్లు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు విలేకరులకు తెలిపారు. సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మాజీ శాసనమండలి సభ్యులు గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ వివరించారు. విలువలబడుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సహాయార్దతను రామచంద్రన్ అభినందించారని తెలిపారు.

## జిల్లాస్థాయి బహుమతి అందుకున్న విద్యార్థి సనా సాఫియా



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల పరిధిలోని జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సన సఫియా కు జిల్లాస్థాయిలో వకృత పోటీలలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా సనసఫియాకు కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, సిబ్బంది అభినయం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన కళాశాల స్థాయిలో స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలను నిర్వహించామన్నాను. జిల్లాస్థాయిలో ఈ నెల 28వ తేదీన జరిగిన కాంపిటీషన్స్ లో మన కళాశాల విద్యార్థి అయిన ఎస్ ఎం సన సఫియా (సెకండ్ ఇయర్ బైపిసి ) 'స్వచ్ఛతా హి సేవా 'అనే అంశం పై నిర్వహించిన పోటీలలో జిల్లాస్థాయిలో సెకండ్ ప్రైజ్ సాధించడం జరిగింది. సోమవారం ఆ విద్యార్థిని గెలుపొందిన సర్టిఫికెట్, మెమొంటోతో కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు అధ్యాపక సిబ్బంది విద్యార్థినికి అందించి అభినం దించారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ఎంపీయూపీ పాఠశాలకు ముదిరెడ్డిపల్లి వాసి అయిన ప్రముఖ పట్టు చీరల వ్యాపారి అశ్వర్థ నారాయణ సౌండ్ సిస్టం ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన రెడ్డి మాట్లాడుతూ 20వేల రూపాయల విలువచేసే సౌండ్ సిస్టం అందజేయడం వారి దాన గుణానికి తార్కానమని అభినందించారు . సౌండ్ సిస్టం దాత అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు మట్టిలో మాణిక్యాల ను సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. గతంలో అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత అశ్వర్థ నారాయణ ను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలత ,లక్ష్మీదేవి, మక్తర్ ప్రభాకర్, ధనలక్ష్మి ,వసుధ, అంజన మూర్తి, పమిద ,ఈశ్వర రెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భాగ్యమ్మ , మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా వలీబాష బాధ్యతలు స్వీకరణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వలి భాష సోమవారం బాధ్యత లు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై శ్రీధర్ బదిలీలో భాగం గా హిందూపూర్ కు బదిలీ కాగా , వారి స్థానంలో నూతన ఎస్సైగా వలీ భాష రొద్దం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చి నట్లు తెలిపారు. మండలంలో ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తన వంతు బాధ్యతగా నిధులు నిర్వహిస్తానని తెలిపారు. నూతన ఎస్సై కు స్థానిక పోలీసులు స్వాగతం పలికారు.

## శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో దసరా నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం, శ్రీ అనంతేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించను న్న దేవి నవరాత్రులను పురస్కరించు కొని సోమవారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అధ్యక్షులు జూటూరు అరవింద, ఉపాధ్యక్షులు దేవరాజు, కార్యదర్శి కలవల మల్లికార్జున, సురేష్, కోశాధికారి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ కమిటీ సభ్యుల చేతుల మీదుగా విడుదల చేశారు.

## టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన పోతుల లక్ష్మినరసింహులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర సభ్యులుగా నియమితులైన పోతుల లక్ష్మి నరసింహులు సోమవారం జిల్లా టిడిపి నాయకులను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, శింగనమల ద్విసభ్య కమిటి సభ్యులు ముంటిమడుగు కేశవ రెడ్డిలను వారి ఇళ్లకు వెళ్లి పోతుల లక్ష్మి నరసింహులు పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల మొదటి జాబితాలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంకు చోటు కల్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇంకా మంచి అవకాశాలు భవిష్యత్తులో పొందాలని వారు పోతుల లక్ష్మినరసింహులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు జానపాటి సత్యనారాయణ, దేవరకొండ నరసింహులు, పోతుల మంజునాథ్, నాయిబ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు కడియాల కొండ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఏడవ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు అనంతపురం నగరం లోని సెయింట్ ఆన్స్ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి సాయికుమార్ ఎంపికయ్యాడు. అక్టోబర్ 6, 7 తేదీలలో కర్నూలు జిల్లా సి బెలగల్ ఉన్నత పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో సాయికుమార్ పాల్గొననున్నాడు. ఎంపికైన విద్యార్థి సాయికుమార్ ను ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరీ అభినందించారు. ఆమె మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ పాఠశాలలో విద్యార్థుల చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడానికి సరైన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ మాధవి, సిస్టర్ సాగరి మేర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# పబ్లిక్ ఫిర్యాదులకు ప్రాధాన్యం...

## మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలపై స్పెషల్ ఫోకస్




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా, పుట్టపర్తి పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వి. రత్న నేతృత్వంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 57 ఫిర్యాదులు ప్రజల నుంచి ఎస్పీకి అందించబడ్డాయి, వీటిలో ప్రధానంగా సివిల్, క్రిమినల్, సైబర్ నేరాలకు సంబంధించిన వివిధ అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ ప్రజల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందించిన ఫిర్యాదులను సత్వరమే విచారించి, బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగుల ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వారు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకునే చర్యలు సమాజానికి ఎంతో ముఖ్యమైన సాయం చేస్తాయని, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఏర్పడేందుకు ఈ విధమైన కార్యక్రమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తామని, ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు.

## మద్యం ప్రియులకు

# ఇక పండుగే పండుగ!!

మొదటి పేజీ తరువాయి

పూర్తిగా నాణ్యతతో కూడిన మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా అక్టోబర్ నుంచి ప్రభుత్వం మద్యం దుకాణాలు రద్దు అవుతున్నాయి. వాటి స్థానంలో ప్రైవేట్ షాపులు రాబోతున్నాయి. అంతేకాదు గత వైసిపి ప్రభుత్వం వల్ల ఇప్పటికే కొనసాగుతున్న నాశరకం బ్రాండ్లు కూడా ఇక కనుమరుగు కానున్నాయి.

### గత ప్రభుత్వంలో నాసిరకం బ్రాండ్లు...

గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు జిల్లాలో మందు బాబులం నుంచి వందల కోట్లు దోచుకుంది.. నాసిరకం బ్రాండ్లను ప్రభుత్వం మద్యం దుకాణాల్లో విక్రయించి అంతకుముందు అందరూ తాగే ప్రముఖ బ్రాండ్లన్నిటిని కనిపించకుండా చేసేసింది. కేవలం వైసీపీ నేతలకు చెందిన ప్రభుత్వ పెద్దలకు ముడుపులు ఇచ్చిన నాసిరకం కంపెనీ బ్రాండ్లను దుకాణాల్లో అమ్మించి దీంతో మందుబాబులు ఐదేళ్లపాటు నరకం చూసి అనారోగ్యానికి గురి కావలన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు తాగే బ్రాండ్ దొరక్క ప్రభుత్వం విక్రయించిన నాణ్యతలేని మద్యాన్ని కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి మద్యం ప్రియుల్లో ఏర్పడింది. అది కూడా పనికిమాలిన బ్రాండ్లను ప్రముఖ బ్రాండ్లను మించిన వెట్టింపు ధరలను మందు బాబులం నుంచి జగన్ ప్రభుత్వం పిండేసింది. చివరకు చీప్ ను కూడా వదల్లేదు. దీని ధర రూ 120 రూపాయలు విక్రయించి మందుబాబుల జేబులు గుల్ల చేసేసింది. వచ్చే నెల నుంచి అమలుకు రానున్న కొత్త పాలసీ కింద కూటమి ప్రభుత్వం చీఫ్ లిక్కర్ను 99కే విక్రయించాలని నిర్ణయించింది. అది కూడా ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండ్ విస్కీ రమ్ము వీరు ఇద్దరు వైన్ కేవలం డబ్బున్న మందుబాబులకే పరిమితం చేయగా కూటమి ప్రభుత్వం వీటిని పేద వర్గాలకు చెందిన మందుబాబులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చిన్న సీసాలో రూ.99కే విక్రయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

### నూతన పాలసీ ప్రకారం దరఖాస్తులకు అవకాశం....

మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నూతన పాలసీని ప్రవేశపెట్టింది. ఈ పాలసీ ప్రకారం ఎవరైనా టెండర్లు పాల్గొని దుకాణాన్ని దక్కించుకునే అవకాశం కల్పించింది. ఈ నూతన మద్యం పాలసీ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఉంటుంది. ఈ కమిటీ ఆధ్వర్యంలోని దుకాణాల టెండర్లకు స్వీకారం చుట్టం ఉంది. కమిటీ నిర్ణయం మేరకు ఎక్సైజ్ శాఖ ఇప్పటికే కసరత్తు చేస్తోంది. 10% కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం దుకాణాలు ఏర్పాటు చేసేలా పాలసీని తీసుకొచ్చింది. దుకాణాలు దక్కించుకున్న వారు రెండేళ్ల కాల పరిమితి ఉంటుంది. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ దుకాణాన్ని నిర్వహించుకోవడానికి అనుమతి ఉంటుంది.

# ఇంటింటికి గ్యాస్ సౌకర్యం ఓ వరం

## - దేవరపల్లిలో హెచ్పీసీఎల్ గ్యాస్ ప్లాంట్ పైప్ సరఫరా మాల్ - తహశీల్దార్ శ్రీధర్ మూర్తి

**పామిడి, మేజర్ న్యూస్ :** హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి గ్యాస్ సౌకర్యం ఓ వరం లాంటిందని అధికారులు అన్నారు. సోమవారం మండలంలోని దేవరపల్లిలో ఇ ఆర్ డీ ఎం పీ లెవెల్-3 ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ కార్యక్రమం చేట్టారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఫ్యాక్టరీస్ డిస్ట్రిక్ట్ అధికారి కేశవ్, జిల్లా ఫైరేస్టేషన్ అధికారి లింగమయ్య, తహసీల్దార్ ఎన్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీఓ డీ ప్రభాకర్ నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, వైద్యులు శివకార్తీక్ రెడ్డి, ఉదయ్ హాజరై మాట్లాడారు. గతంలో వంట వండడడానికి రాళ్ళను రఫ్ ఆడించడం, బొగ్గులు, వంట చెరుకు, అగ్గిపుల్లలు, ఇంధన వనరులైన కిరోసిన్, పెట్రోలు వాడకంతో నిప్పును రాజేసేవారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల వాడకంతో గ్యాస్ స్టౌవ్ ద్వారా ఆహారం తయారు చేసుకుంటున్నాం. దీన్నే మరింత సౌలభ్యం చేస్తూ ప్రతి ఇంటింటికి ఎల్పీజీ సరఫరా చేయాలన్న హెచ్పీసీఎల్ సంస్థను వారు అభినందించారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు 160 కేజీల ప్రెజర్ తో వెళ్ళిన పైప్ లీకేజీ కాకుండా ఉండేలా నాణ్యత ప్రమాణాలతో




పైజెన్ 5 అడుగుల లోతులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి సంఘ విద్రోహ శక్తుల వల్ల గ్యాస్ పైప్ లైన్ లీకేజీ కాకుండా అప్రమత్తంగా ఉంది. మన జాతీయ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గ్యాస్ లీకేజీ పరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా ట్రోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలన్నారు. ఫైర్, పోలీస్, హెల్త్ శాఖాపరంగా ప్రమాదకర పరిస్థితుల్లో ముఖ్య భూమిక వహిస్తాయన్నారు. అంతకుముందు ఎల్పీజీ గ్రాస్ పైప్ లైన్ సరఫరాపై మాక్ డ్రిల్ ను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై సూర్యనారాయణ, హెచ్పీసీఎల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు

# అమడగూరు విద్యార్థులు ఎంపిక



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులు జిల్లాస్థాయిలో వివిధ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ జిలాన్ భాష, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త చెరువులో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలలో ఆమ దగూరు మండలం నుంచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థు లను పాఠశాల ఉపాధ్యాయులు అభినం దించారు. ఉన్నత పాఠశాల నుండి అండర్ 17 వాలీబాల్ నందు గౌతమ్ సాయికు మార్, అండర్ 14 కబడి నందు జయంత్ అండర్ 17 బాలికల విభాగంలో చందన, కబడ్డీ బాలురు విభాగంలో గౌతమ్ సాయికుమార్, కేజీబీవీ పాఠశాల నందు అండర్ 14 బాలికల విభాగంలో యోగా నందు భూమి, అండర్ 17 బాలికల యోగ విభాగంలో వైష్ణవి, మహమ్మదాబాద్ మస్తాన్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అండర్ 17 వాలీబాల్ విభా గంలో వెంకటేష్, అండర్ 14 కబడ్డీ విభాగంలో ఫాజిల్ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపా ధ్యాయులు షబ్బీర్ భాష తెలిపారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థు లను తోటి ఉపాధ్యాయ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

## సీట్ల భర్తీపై జాయింట్ కలెక్టర్‌తో సమగ్ర విచారణ జరిపించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి సీట్ల భర్తీపై జాయింట్ కలెక్టర్‌తో సమగ్ర విచారణ జరిపించాలని వీసీకె రాష్ట్ర కార్యదర్శి మందా రమేష్ సోమవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్‌ను కోరారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీల సిఫార్సులు, ప్రజా సంఘాలు సిఫార్సులను పరిగణలోకి తీసుకుని మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా గురుకులాల్లో సీట్ల భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ డీసీవోకు ఆదేశించారన్నారు. అయితే సీట్ల భర్తీలో సిఫార్సు లేఖలకు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించిన, సిఫార్సులు లేకపోయినా మెరిట్ లేకుండా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థికి ఎక్కువ మార్కులు వచ్చినట్లు, మెరుగైన ర్యాంకు వచ్చినట్లు ఆర్జీలు,ర్యాంకు కార్డులు సృష్టించి సీట్లు కేటాయించారని ఆరోపించారు.దీంతో ఎంతో మంది 17,18 మార్కులు వచ్చిన విద్యార్థులు నెలల తరబడి కార్యాలయం చుట్టు తిరిగినా సీట్లు కేటాయించలేదని విమర్శించారు. ఇలాంటివి అనేకంగా జరిగినట్లు అనుమానాలున్నాయని, వీటిని అన్నింటిపై జాయింట్ కలెక్టర్‌ను విచారణతో చేయించి సమగ్రంగా మెరిట్ జాబితాలు, విద్యార్థులు ప్రవేశ పరీక్షల ర్యాంకులు పరిశీలించి అక్రమాలకు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులను నిగ్గుతేల్చి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అంబులెన్స్ దోపిడీని అరికట్టండి..

### - జిల్లా కలెక్టర్ ను కోరిన ప్రజాసంఘాల నాయకులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద ఉన్న అంబులెన్స్ లా దోపిడీని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్కు సోమవారం ప్రజా ఫిర్యాదుల సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని సమర్పించారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇష్టానుసారంగా రేట్లు నిర్దేశించి పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వారు తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పోషన్ అభియాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలి..

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తిమేజర్ న్యూస్: : పోషన్ అభయాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పోషకాహార మాసోత్సవాలు ముగింపు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ర్యాలీకి జెండా ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఎనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి గణేష్ సర్కిల్ వరకు సాగి గణేష్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మంజువాణి , డిసిహెచ్ఎస్ తిపేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

### - ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల




మడకశిర ,మేజర్ న్యూస్:గ్రామీణ ప్రాంతాలలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలను పెంచి, పార్టీని బలో పేతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల కార్యకర్తలను వారు సూచించారు. స్థానిక పట్టణం లోని మార్కెట్ యార్డు వద్ద సోమవారం ఏర్పాటు చేసిన తెదేపా విస్తృత స్థాయి సమావేశంలో వారు బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జుల , నాయకులు, కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ బలోపేతం పై వారు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ , ఏ పార్టీలోను లేనివిధంగా కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా ద్వారా అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు పార్టీకి అండగా నిలిచి 2024 ఎన్నికల్లో కనీ విని ఎరగని రీతిలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తెదేపా అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

తెదేపా సభ్యత్వం తీసుకునే ప్రతి కార్యకర్తకు రూ. 2లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఆగలి జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పాండురంగప్ప, భక్తర్,కన్నా, భూత్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 650-2 సర్వేనెంబర్‌లో పలు పునాదులు కూల్చివేత

### - బీజేపీ నాయకుల పనే అని ప్లంబర్స్ అసోసియేషన్ ఆరోపణ -ఘటనా స్థలంలోనే బీజేపీ నాయకులతో వాగ్వాదం

### - ముగ్గురిపై పోలీసులకు ఫిర్యాదు - రూ.50లక్షలు డిమాండ్ చేశారు... ఇవ్వనందుకే దారుణం - ప్లంబర్స్



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని సర్వేనెంబరు 650-2 సర్వేనెంబర్ లో పలు పునాదులను హిటాచిల ద్వారా కూల్చివేశారు. విషయం తెలుసుకున్న యజమానులు, ప్లంబర్స్ అసోసియేషన్ అక్కడికి చేరుకుని నిలువరిం చడానికి ప్రయత్నించగా కొందరు బీజేపీ నాయకులు ఆ పునాదులు మావేనంటూ అడ్డుత గలడంతో ఇరువర్గాల మధ్య తోపులాలట చోటు చేసుకుంది. అప్పటికే దాదాపు పునాదులు, అందులో నిర్మించిన గోడలు సైతంహిటాచులతో కూల్చివేశారు. దీంతో రూ. 15లక్షలు నష్టం వాటిల్లిందని ప్లంబర్స్ అసోషియేషన్ పేర్కొంది. కూల్చివేతలో పాల్గొన్న ముగ్గురు బీజేపీ నాయకులపై పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు 650-2-సర్వేనెం బరులో దాదాపు 15 సంవత్సరాలుగా వివాదం నడుస్తుండగా అవి కాస్తా కోర్టు వరకు వెళ్లింది. 2023లో ప్లంబర్స్ అసోషియేషన్కు అనుకూలంగా తీర్పురావడంతో అప్పటి వైసీపీ ప్రభుత్వం కనుసన్నల్లో పట్టాల పంపిణీ జరిగింది.ఈ పట్టాల పంపిణీలో అర్హులతో పాటు వైసీపీకి చెందినకొందరు విలువైన స్థలాలను అక్రమ మార్గంలో దక్కించుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీరిలో అర్హులు ఎవరు అనర్హులు అన్న దానిపై విచారించాలనుకున్న తరుణంలో బీజేపీ ముసుగులోకొందరు వ్యక్తులు అడ్డదారులు తొక్కుతూ తమ ఆదిపత్యాన్ని చెలాయిం చడం కోసం అర్హులైన స్థల యజమానులపై తమ కర్కశతత్వాన్ని చూపారు. ఏకం గా హిటాచులు పెట్టి నాలుగు గునాదులు, గొడలు నిర్మించిన వాటిని కూల్చి వేయడంతో వివాదం చెలరేగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు అక్కడికిచేరుకుని బీజేపీ ముసుగులో నిర్మాణాలు తొలగిస్తున్న వారితో వాగ్వవాదానికి దిగి అక్కడి నుంచి వెళ్లగొట్టారు. ప్లంబర్స్ అసోషియేషన్కు టీడీపీ నేతలు నిలబడటంతో బీజేపీ ముసుగులో వచ్చిన సోము అనే వ్యక్తిని పోలీసులు స్టేషను తీసుకెళ్లారు. దీంతో రూ. 15 లక్షలు నష్టం వాటిల్లిం దని ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు పేర్కొన్నారు. టీడీపీ తమకు అండగా నిలబడకపోతే మరింత అన్యాయానికి గురయ్యేవారమని అసోషియేషన్ నాయకులు పేర్కొన్నారు. కాగా మంత్రి సత్యకుమార్ పేరు చెప్పి గత కొద్ది రోజులుగా రూ. 50లక్షలతో పాటు 15 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తు వచ్చారని వారు ఆరోపించారు. దీంతో పునాదుల కూల్చివేతలో గొడుగునాగరాజు, సోము, బాలకృష్ణయాదవ్ లు పాల్గొన్నారని పోలీసులకు వచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

# సాయిట్రస్టు ఆధ్వర్యంలో 1629 మంది ఆత్మ బంధువులకు అంత్యేష్టి, పిండ ప్రదాన కార్యక్రమం..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లోమానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా కలవడానికి బయపడుతున్న ఈ రోజుల్లో మానవత్వం ఇంకా గిలి ఉందని కరోనా లాంటి వ్యాధులు మనుషలను చంపవచ్చు నేమో కాని సాయిట్రస్టు సభ్యుల యొక్క మాన వత్వాన్ని చంపలేవని మరోసారి నిరూపించారు. వివరాల్లోకి వెళితే.. సాయిట్రస్టు ద్వారా అంతిమ సంస్కా రాలు నిర్వహించిన టువంటి 1629 మంది ఆత్మ బంధువులకు వారివారి సంప్ర దాయాల ను అనుసరించి సాయిట్రస్టు ఆధ్వర్యంలో పూడ్చడం లేదా కాల్చ డం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అంతటితో ఆగకుండా వారం దరికీ ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందిన వారి ఆత్మ లకు శాంతి కలగాలని మహాలయ పక్షాలలో సోమవారం త్రయోదశి రోజున తెలంగాణ రాష్ట్రము మొహబూబ్ నగర్ జిల్లా, అలంపురం లో సంగమేశ్వరం ప్రదేశంలో 1629మందికి వారి వారి పేర్లతో పిండ ప్రధానం చేయడం జరిగింది. అకాల మరణం పొందిన వీరం దరికీ కైవల్యం ప్రసాదించాలని నారాయణబలి హోమం, అత్యేష్టి హోమం, తిల తర్పణలు, గోదానం, భూదానం, సువర్ణదానం, తదితర దానాల ను గోతులా భార కార్యక్రమా లను సాంప్రదాయ పద్ధతిలో సాయి ట్రస్టు అధ్యక్షులు విజయ సాయికు మార్ ఘనంగా నిర్వ హించారు. సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయికు మార్ మాట్లాడుతూ.. ఈ సం వత్సరం మృతి చెందిన వారికి అంతిమ సంస్కారాలు నిర్వహిం చినటువంటి వారం దరికీ పిండ ప్రధానం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమం కర్నూలుకు చెందిన ఉమాకాం త్శర్మ, శ్రీకొండ సిద్దాంతి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వారందరికీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి సంస్థల అధ్యక్షులు విజసాయి కుమార్, సాయి సంస్థ నారాయణనాయక్, సాయిసేవకులు రమణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని సవితమ్మ పరామర్శించారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఎగ్రేషియా చెక్కును మంత్రి సవితమ్మ అందజేశారు. గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి తాండాలో ఆదివారం తెల్లవారు జామున పిడుగు పడి చనిపోయిన దాశరథి నాయక్ కుటుంబాన్ని మంత్రి సవితమ్మ పరామర్శించి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మంత్రి సవితమ్మ తీసుకెళ్ళి తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు.



మరణించిన వారికి ఒక్కొక్కరికి రూ.4లక్షలు, ఒక్క పాడి ఆవు రూ.37500లు, మొత్తం మరణించిన ఇద్దరికీ రూ.8లక్షలు మరణించిన పాడి ఆవులు రూ.75,000ల చెక్కును దాశరథి నాయక్ కుమారుడు జగదీష్ నాయక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ స్థాపన కోసం కృషి చేద్దాం

**-వానవోలులో పౌర హక్కుల దినోత్సవం సభలో జిల్లా ఎస్పీ రత్నం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సమాజంలో అసమానతలు తొలగించి నవ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలాని జిల్లా యాస్పి రత్నం పిలుపునిచ్చారు. వానువోలులో సిఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా సత్యానికి మారుపేరు అని ఇలాంటి జిల్లాలో అసమానతలు తొలగిపోవాలని రెండు గ్లాసుల పద్ధతి ఉండకూడదనినవ సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఐపిఎస్ కోరారు. గతంలో చండూరు కారంచేడు లాంటి గ్రామాలలో ఎస్సీ ఎస్టీలపై హత్యలు హత్యాచారాలు దాడులు లాంటివి జరిగి అప్పట్లో ప్రభుత్వాలను యిబ్బందులకు గురి చేశాయని అలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడ పునరావతం కాకుండా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ సమాజం మరియు చట్టాలపై అవగాహన విద్య తోనే వస్తుందని ప్రతి ఒక్కరూ మక్కువతో కష్టపడి ఇష్టపడి చదవాలని తల్లీ తండ్రులు కూడా తమ పిల్లలను చదివించినప్పుడే భవిష్యత్తు తో పాటు మన కుటుంబం గ్రామం పట్టణం బాగుపడుతుందన్నారు. బాల్య వివాహాలు వద్దని గ్రామీణ ప్రాంతాల్లో ఆడ మగ తేడా ఉండకూడదని, రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. ఎస్సీ ఎస్టీలను ఎవరైనా సరే చిన్నచూపు చూసినా కులంతో దూషించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగు




తుందన్నారు. అనంతరం వానవోలు గ్రామానికి చెందిన వెంకట రమణతో పాటు వెంకటరమణమ్మ అను ఇరువురు తమ గ్రామంలో హొటళ్లలో దళితులు వెళితే మరో గ్లాసులో టీ ఇస్తున్నారని అదే కాకుండా, కొన్ని సంవత్సరాలుగా బార్బర్ షాపులలో దళితుకు, కటింగ్ షేవింగ్ కూడా చేయడం లేదని, తమ గ్రామానికి చెందిన దళితుల స్మశాన వాటికకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ దృష్టికి తెచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంలో పూజలు నిర్వహించడానికి వెళితే తమకు అవమానించారని తెలిపారు. ఈ విషయంపై ఎస్పీ రత్న ఐపిఎస్ మాట్లాడుతూ మూడు నెలలలో గ్రామ పెద్దలతో మరో సమావేశం నిర్వహించి రెండు గ్లాసుల విధానంతో పాటు ఎస్సీ ఎస్టీలపై ఇలాంటి అసమానతలు జరగకుండా రూపు మాపుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ మారుతి, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, విద్యుత్ శాఖ ఏఈ బాలకృష్ణ చౌదరి, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులతో పాటు వానవోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి లడ్డులో కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన చిలకం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డు ప్రసాదంలో నెయ్యిలో కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శిచిలకం మధుసూదన్రెడ్డి సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్కల్యాణను కోరారు. జంతువుల కొవ్వుతో తయారు చేసిన పదార్థాలను నెయ్యిలో కలపడంతో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు మేరకు స్థానిక కొత్తపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో చిలకం మధుసూదన్రెడ్డి, ఆయన సతీమణి చిలకం ఛాయాదేవిలు సోమవారం రాత్రి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవారు ప్రసాదంలో కల్తీ నెయ్యికలిపి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, ఇటువంటి వారిని ఎవరు క్షమించరాదన్నారు. తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన జగన్, సుబ్బారెడ్డి, కరుణాకర్రెడ్డి, ధర్మారెడ్డిలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీఎం, డిప్యూటీ సీఎంలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సురక్షిత సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

**-ఎస్సై సుధాకర్ యాదవ్**

**రామగిరి మేజర్ న్యూస్:** అందరం కలసి శుభ్రం మరియు సురక్షిత సమాజాన్ని ఏర్పాటు చేద్దామని మండల ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెర్లోపల్లి ఎస్సీ కాలనీలో ప్రజా భద్రతను పెంచేందుకు శుభ్రత డ్రైవ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వేయించిన వ్యర్థాలు మరియు అశుద్ధిని జెసిపి పరికరాలు ఉపయోగించి సమర్థవంతంగా ఎలా శుభ్రం చేయించాలో అవగాహన కల్పించారు. అలాగే రోడ్డుపై వేసిన వ్యర్థాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎలా కలుగజేస్తాయని ఆయన అవగాహన కల్పించారు. ఒక సురక్షిత వాతావరణాన్ని కాపాడేందుకు నిరంతరం శుభ్రత డ్రైవ్స్ నిర్వహిస్తామని, పౌరుల బాధ్యతను ప్రోత్సహించేందుకు సమాజ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు.



# ఉచిత న్యాయ సేవా సదస్సు

**రామగిరి మేజర్ న్యూస్** గ్రామంలో మహిళా శక్తి అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,పాలకవర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల పాత్ర



గురించి, మద్యపానం వలన కుటుంబం లోఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాల పై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి కాంచన సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించి తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహాశక్తి సీఈవో రమీజ, టీంబక్ట్ నుండి రవళి హాజరు కావడం జరిగింది

# నూతన తహశీల్దారును కలిసిన టిడిపి నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ జి.మారుతిని సోమవారం పాలసముద్రం పంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో



బెల్లాలచెరువు చంద్ర (టీడీపీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్), బి.ఏ.మనోహర్ (క్లస్టర్ ఇంచార్జ్), హరీష్ రెడ్డి, ఆర్ చంద్రశేఖర్, ఆదినారాయణ, సాలెప్ప, చంద్ర నాయక్, లక్ష్మన్న పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్, కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**రామగిరి మేజర్ న్యూస్:** ఇటీవల అండర్ 19 విభాగంలో జిల్లా స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ కబడ్డీ పోటీలలో రామగిరి మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సర్వేశ్వరి, పీడీ సురేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ ఏలూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో మోడల్ స్కూల్



విద్యార్థి మోక్షిత్ రాయల్ పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల ఆరో తేదీన శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పి అనూష విద్యార్థి పాల్గొన్నట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సర్వేశ్వరి ,పీడి సురేష్ ,కమల్ భాష ,నాగరాజు, గిరిబాబు, వెంకటాచలపతి పాఠశాల సిబ్బంది అభినందించారు.

# జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటిన ధర్మవరం విద్యార్థులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** కేరళలో ఈనెల 22,23,24 తేదీలలో ఇండియా ఉమెన్స్ నేషనల్ వీఎన్ కే ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి జూడో పోటీలలో ధర్మవరంకు చెందిన విద్యార్థిని కురుబ గవ్వల యువసంధ్య మైనస్



28కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాదించడం ఏపీ ఎంతో గర్వకారణమని టీడీపీ నాయకులు సంధారాఘవ, సంధారవిలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విద్యార్థి గవ్వల యువసంధ్యను వారు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మరో విద్యార్థిని అక్షయ్ గుజరాత్లో అక్టోబరు 3 నుంచి8వతేదివరకు జరిగే స్కూల్ గేమ్స్ జూడోపోటీలకు ఎంపికైంది. దీంతో ఆ విద్యార్థిని కూడా సత్కరిం చారు. ఒక్కొ విద్యార్థికి రూ.10వేలు చొప్పున నగదు బహుమతి కూడా అం దజేశారు.ఈ కార్యక్రమంలో మాంగళ్యశిల్క్స్ యజమాని జింకాపురుషోత్తం, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్, కోచ్ ఇనాయాత్ బాషా పాల్గొన్నారు.

# తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న జి. మారుతి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని గోరంట్ల బిజెపినాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నాయకులు బోయ లక్ష్మీనారాయణ, వెంకటాచలం, గంగంపల్లి గంగాధర్, నరేష్, శంకర, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోనినారాయణ పాఠశాలలో సోమ వారం ముం దస్తు దసరా వేడుకలను ముం దస్తుగా ఘనంగా నిర్వహించారు. నారా యణ పాఠశాలల డీన్ రమేష్ బాబు, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎం. సర్ఫరాజ్ ఖాన్ పర్యవేక్షణలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ముం దస్తుగా పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా పాఠశాల అలంకరణ తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉగాది పండుగ విశిష్టత గురించి పండుగ యొక్క ప్రాముఖ్య తను వివరిస్తూ విద్యార్థిని, విద్యా ర్థులకు క్లుప్తంగా తెలియజేశారు. అనం తరం తీర్థప్రసాదాలు అందరికీ పంచిపెట్టారు విద్యార్థిని , విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు చూపరులకు ఎంత గానో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ సర్ఫరాజ్ ఖాన్ పఠాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థు లకు విద్యతో పాటు సాంస్కృతిక కార్య క్రమాల ద్వారా పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా విద్యను బోధిస్తు న్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు తెలుగు సంప్రదాయాన్ని ఉట్టిపడేలా వేషాధా రణ అందరిని అలరించి, ఆకట్టుకున్న విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం వారికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నారా యణ పాఠశాల అకడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ఈ కిడ్స్ రాసినేని హరిత, ఈ చాంప్స్ నియామత్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు గుర్తింపునకు గ్రామ సభలు : ఎంపీడీవో

ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టి ఉపాధి పనులు గుర్తింపు నిమిత్తం ప్రతి పంచాయతీ కేంద్రం లోనూ రెండవ తేదీన గ్రామసభలు నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో కవిరాజ్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన భవిష్యత్ పనులు, అభివృద్ధి పనుల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరుగు తుందన్నారు. గ్రామ స్తుల తీర్మానం మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలకు ఉపాధి కూలీలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## స్వచ్ఛత మీసేవపై వ్యాసరచన పోటీలు



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండువారిపల్లి సమీపంలో ఉన్నకస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో మునెప్ప ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినిలకు వ్యాసరచన, కల్చరల్, ఉపన్యాసం పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మునెప్పమాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రమశిక్షణ, శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్డి నసీమా, కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ వెంకట రమణమ్మ, ఏపీఎం గోపాల్, మండల కోఆర్డినేటర్ ఆదినా రాయణ, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అవగాహన కార్య క్రమాలు

నల్లమాడ,మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ వర్గాలు నివసిస్తున్న కాలనీలు గ్రామాలలో సోమ వారం అవగాహన కార్యక్రమాలను ప్రతి నెల 30వ తేదీన నిర్వహించేందుకు ప్రభుత్వ శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ లోనూ ,అరవాండ్లపల్లి తండాలో గ్రామస్తులతో సమా వేశం నిర్వహించి తహసిల్దార్ రంగనా యకులు, సిఐ నరేందర్ రెడ్డి సర్పంచ్ రమావతి భారతి ప్రధానోపాధ్యాయుడు చాంప్ల నాయక్ మాజీ సమితి ప్రెసిడెంట్ రామా నాయక్ లు నిర్వహించారు. అధికారు లు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అదే విధంగా గ్రామాల్లో మౌలిక సదుపా యాలు కల్పించేం దుకు ప్రభుత్వం అన్ని విధాల ముందుంటుం దన్నారు. కక్షలు లేకుండా ప్రశాంతంగా జీవనం సాగించాలని ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సాగా లని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారా నికి కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ గనే నాయక్ , విఆర్ఓ వాసుదేవ రెడ్డి ,సిద్దు నాయక్ ,రాథోడ్, బబ్లు, గ్రామస్తులు ఉన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం : ఎంపీడీవో

**అమడగూరు, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుందాం వ్యాధులను దరి చేర నివ్వకుండా నిర్మూలిద్దామని ఎంపీడీవో మునెప్ప పేర్కొ న్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల, ఐకెపి కార్యా లయాల ఆవరణ లలో ఎంపీడీవో మునెప్ప, సిబ్బంది చీపురు చేత పట్టి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునప్ప మాట్లాడు తూ స్వచ్ఛత మీసేవ కార్య క్రమం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దన్నారు. స్వచ్ఛభారత్ ను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభు త్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత మీసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వచ్ఛత మీసేవ కార్యక్రమం ద్వారా 15 రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పరిసర పరిశుభ్రత పాటించేం దుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడు తుందన్నారు. గ్రామా లలో



ప్రజలు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్ర పాటించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జిలాన్ భాష, ఈవో ఆర్‌డి నసీమా, ఏపీవో అమరావతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివా సులు, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ ఆదినారాయణ, పంచాయతీరాజ్ శాఖ, అధికారులు, పారిశుద్ధ కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి పోలీస్ స్టేషన్ కు తాజాగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరిం చిన నరేంద్రను టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు ఆర్ సూర్య ప్రకాష్, మైదు గోళం సర్పంచ్ రామచంద్రారెడ్డి,మాజీ సర్పంచులు వెచ్చం రవీంద్ర, నాగలిం గారెడ్డి తదితరులు ఎస్సై నరేంద్రకు పండ్లు పలాలు, పుష్పగుచ్చాల అందించి అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ వంతు కృషి చేయాలని టిడిపి నాయకులు ఎస్సైని కోరారు. రాజకీయ పార్టీ నాయకులు, ప్రధానంగా ప్రజల సహకారంతో మండలం ప్రశాంత వాతావరణంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తానని ఎస్సై పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రాజును కలిసిన పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో ఎమ్మెల్యే రాజును పెనుగొం డ డిఎస్పి వెంకటేశ్వర్లు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఆయనకు అందజేశారు. అనంతరం నూతనంగా డిఎస్పి పదవి బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఎమ్మెల్యే రాజు శుభాకాంక్షలు తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారం

### - పైప్ లైన్‌కు మరమ్మతులు చేయించిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్:మండలంలోని తలమర్ల వాండ్లపల్లి పంచాయతీలోని ఉప్పార్లపల్లి గ్రామానికి గ్రామానికి సంబంధించి వేసిన పైప్ లైన్ పగిలిపోవడం జరిగింది. దీనితో గ్రామస్తులు తగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. వెంటనే సమీక్ష పరిష్కారానికి కృషిచేసి తాగినీటి సమస్యను తీర్చిన సర్పంచుకు గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలే పరిష్కారం గా పనిచేస్తానని మీ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి చొరవ చూపుతానని సర్పంచ్ పంచాయతీ పరిధిలోని ప్రజలను సూచించారు.

## నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా నారాయణస్వామి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే వారి సమస్యలు తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని, కార్యాలయ సేవలు అందుబాటులో ఉంచుతామని సోమవారం డిప్యూటీ తాసిల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నారాయణస్వామి తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికా రుల సమన్వయంతో సకాలంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కదిరి ఆర్డీవో కార్యాలయం నుండి ముదిగుబ్బ డిప్యూటీ తాసిల్దారుగా నారా యణస్వామి పదవి బాధ్యతలు స్వీకరించారు.

## డిప్యూటీ తహశీల్దార్‌గా సూర్య ప్రతాప్ యాదవ్



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం డిప్యూటీ తహశీల్దారుగా సూర్య ప్రతాప్ యాదవ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనకు సాధారణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీ ల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో ఆఫీస్ నందు ఏవోగా విధులు నిర్వహిస్తున్నానని, సోమ వారం కూడేరు మండల డిప్యూటీ తహశీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందని, మండల వ్యాప్తంగా ప్రజల సమస్యలపై ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని, మండలంలోని ప్రజలకు వారధిగా ఉంటానని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపడు పెడుతున్న రెవిన్యూ విభాగానికి సంబంధించి కార్యక్రమాలని ప్రజలకు తెలియజేయడం న్యాయమైన సమస్యలను ప్రజలకు పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తానని అన్నారు. గతంలో డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ కనేకల్లు మండలమునకు బదిలీ కావడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసన్న కుమార్, విఆర్ఓ లు, వెంకట రమేష్, ఓబులేష్, సాకే గోపాల్, రామకృష్ణ, సాయి, నాగన్న, రవి, రుక్మిణి, వెంకట నరసయ్య వీఆర్ఏలు, అటెండర్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్‌కు మాజీ ఎమ్మెల్యే ఈరన్న శుభాకాంక్షలు

మడకశిర, మేజర్, న్యూస్:పెనుకొండ ఆర్డిఓగా పదవి బాధ్యతలను స్వీకరిం చిన ఆనంద్ కుమార్ ను సోమవారం పెనుకొండ ఆర్డి ఓ



కార్యాలయంలో మడకశి ర మాజీ ఎమ్మెల్యే మద్దన కుంట ఈరన్న మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి, పూలమా లవేసి ఘనంగా సన్మా నించి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రొళ్ల, మడకశిర, అమరాపురం తహసీల్దార్ గా విధులు నిర్వహించిన ఆనంద కుమార్ పెనుకొండ ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరిం చడంపట్ల ఆయన తన హర్షం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎంపిపిలు అశ్వర్థరామప్ప,టిడిపి రైతు అధ్యక్షుడు రాజ్ గోపాల్, బొజ్జప్ప,ఆదినారాయణ,మాజీ ఎస్ఐ గణేష్, పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిన వంతెనలను పూర్తి చేయండి

## – సీఎంకు కాలవ శ్రీనివాసులు వినతి



**కనేకల్లు, మేనేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు రైల్వే వంతెనలను పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు. సోమవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి, ఈ మేరకు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో తెలుగుదేశం పాలనా కాలంలో రాయదుర్గం పట్టణ ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రెండు ఫ్లై ఓవర్లను మంజూరు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. రైల్వే శాఖ వారు చేయాల్సిన పనిని ఇప్పటికే పూర్తి చేశారన్నారు. రాష్ట్ర వాటాను వైసిపి ప్రభుత్వం విడుదల చేయాలని కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు వంతెనలు దిష్టి బొమ్మల్లాగా దర్శనమిస్తున్నాయని కాలవ వివరించారు. ప్రస్తుతం మళ్ళీ ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నందువల్ల ఆ వంతెనల పనులను చంద్రబాబు పూర్తి చేస్తారన్న విశ్వాసం ప్రజల్లో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కావున వచ్చే ఆర్థిక సంవత్సరంలోనైనా వీటికి నిధులు మంజూరు చేసి పనులను తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. రాయదుర్గం అనంతపురం రోడ్డులో నిర్మాణంలో ఉన్న వంతెనకు రూ.44కోట్లు అలాగే రాయదుర్గం – కనేకల్లు రోడ్డులోని వంతెనకు రూ.35కోట్లు నిధులు అవసరమని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారనీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# విధుల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి : ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్సై, ఆపైస్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలుండాలి. కేసులు వీగిపోకూడదు. నిందితులకు శిక్ష... బాధితులకు న్యాయం జరగాలంటే .. .నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. ప్రతీ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.డి లు తప్పనిసరిగా రాయాలి. లాకప్ గదులు క్లియర్ గా ఉంచుకోవాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. అన్ని విభాగాలు సమన్వయంతో పురోగతి సాధించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేయాలని అన్నారు. సి.సి కెమేరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిసి కెమేరాల సేవలు చాలా కీలకం అని తెలిపారు. జిల్లాలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులకు తావుండకూడదు. కింది స్థాయి మట్కా బీటర్ నుండీ నిర్వాహకుల వరకు ఎవర్నీ వదలొద్దు. ఇసుక అక్రమ రవాణా, గంజాయి నియంత్రణలపై దృష్టిపెట్టాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వేయండి. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించాలన్నారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హోదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం. విధులు సమర్థవంతంగా నిర్వర్తిద్దాం అని తెలిపారు. ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మెరుగైన సేవలు అందిద్దాం అని అన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులు స్వేచ్ఛగా బాధలు చెప్పుకునేలా పరిస్థితులు కల్పించాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి. సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవికుమార్, శ్రీనివాస్, రామకృష్ణుడు, ఎస్ మహబూబ్ బాషా, జిల్లాలోని పలువురు సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# భవిత పాఠశాలలో బుద్ధిమాంద్యం విద్యార్థులకు విలువైన వస్తువుల పంపిణీ

## – పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె. రాకేష్

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో భవిత పాఠశాలలో బుద్ధి మాంధ్యపు విద్యార్థులకు రూ.40వేల విలువైన వస్తువుల పంపిణీ మానసిక రుగ్మతల నుండి విద్యార్థులు త్వరగా కోలుకోవాలని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె. రాకేష్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న భవిత పాఠశాలను ఆయన సందర్శించారు. బుద్ధి మాంధ్యపు పిల్లల ఆలోచనా దృక్పథాలు, వారి జీవనశైలిని ఉపాధ్యాయులు జడ్జికి వివరించారు. ఈ సందర్భంగా జడ్జి రాకేష్ బుద్ధి మాంధ్యపు పిల్లలతో ముచ్చటించారు. వారి కోసం ఆట వస్తువులు, పెన్నులు, పుస్తకాలు, ఇతర స్టేషనరీ వస్తువులు , తినుబండారాలు, విలువైన వస్తువులను వారికి అందజేశారు. అదేవిధంగా, బుద్ధి మాంధ్యపు పిల్లలకు బోధించే ఉపాధ్యాయులకు చీరలు పంపిణీ చేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జడ్జి కె. రాకేష్ మాట్లాడు తూ, బుద్ధి మాంధ్యపు పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జన్యుపరమైన లోపాలు మరియు ఇతర కారణాలు వారి మానసిక ఎదుగుదలకు అవరోధంగా ఉన్నప్పటికీ, సరైన అభ్యసనం ద్వారా వారిలో మార్పు తీసుకురావడానికి ఇది దోహదం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన విధానం వల్ల పిల్లలలో మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, క్రిమినల్ క్లర్క్ మంజునాథ్, సివిల్ క్లర్క్ అశ్వర్థనారాయణ, కోర్టు కానిస్టేబుల్స్ హరినాథ్, పెద్దారెడ్డి, రామాంజనేయులు, చంద్రణాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 46 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేత



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గత నెలలో .... జిల్లా వ్యాప్తంగా మంచి పని తీరు కనపరిచిన 46 మంది పోలీసులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. నిందితులను సకాలంలో కోర్టు ముందు హాజరు పరిచి రెండు జీవిత కాలాల శిక్షలు పడేలా కృషి చేయడం... హత్యా కేసుల్లో యావజ్జీవ శిక్షలు పడేలా కోర్టులకు సహకరించడం... సంచలనం రేకెత్తిన ఏటిఎం కేంద్రాల్లోని చోరీల ఛేదింపు ఘటనల్లో శ్రమించడం... దొంగలను అరెస్టు చేసి ద్విచక్ర వాహనాలు రికవరీ చేయడం లాంటి మంచి పనులు చేసిన పోలీసులను ఎస్పీ గారు అభినందించారు. వీరిలో సి.ఐ లు ఇస్మాయిల్, సాయినాథ్, శాంతిలాల్ , ప్రతాప్ రెడ్డి, షేక్ జాకీర్ ... ఎస్సైలు నాగమధు, సాగర్, గౌస్ మహమ్మద్ బాషా, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డిలు ఉన్నారు. మిగితా వారిలో ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

# భక్తాంజనేయస్వామి విగ్రహం చోరీ



**పామిడి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం పెన్నానదిలో ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు సోమవారం తెల్లవారుజామున భక్తాంజనేయస్వామి మూలవిరాట్ను దొంగలించారు. ఆలయ ధర్మకర్త షన్ముఖ కుమార్ వివరాల మేరకు... పెన్నానదిలో సీతారాంజనేయస్వామి ఆలయం, భక్తాంజనేయస్వామి ఆలయాలు ఎదురెదురుగా ఉన్నాయి. 1938 సంవత్సరంలో వారి పూర్వీకులు ఈ ఆలయాలను నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకూ నిత్య పూజలు, ఆలయ కైంకర్యాలు జరుపుకుంటూ వస్తున్నారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు భక్తాంజనేయస్వామి ఆలయం తలుపులకు ఉన్న తాళంను పగులగొట్టి తవ్వి స్వామివారి మూలవిరాట్ను అపహరించారు. ఉదయాన్నే పూజ చేసేందుకు అర్చకుడు వచ్చి చూడగా తాళం పగులగొట్టి స్వామి వారి మూలవిరాట్ను తస్కరించినట్లు గుర్తించి ఆలయ ధర్మకర్తకు తెలియజేశారు. గుప్త నిధుల కోసం తవ్వి మూలవిరాట్ను అపహరించినట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపడుతున్నారు.

# ధర్మవరంలో ఆగని వైసీపీ ఆగడాలు

**-టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకులు కత్తులతో దాడి**
**- ఆసుపత్రికి తరలింపు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో వైసీపీ నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇటీవల ధర్మవరం సబ్ జైలు వద్ద జరిగిన బీజేపీ, వైసీపీ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ మరువక ముందే సోమవారం ఉదయం కొత్తపేటలో టీడీపీ కార్యకర్త లక్ష్మణస్వామి పై. వైసీపీ నాయకులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారు. తీవ్రంగా గాయపడిన లక్ష్మణ స్వామిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. బాది తుడు లక్ష్మణ స్వామియాదవ్ తెలిపిన వివరాల మేరకు.. తానుచేనేత కార్మికుడిని పట్టుచీరలను షాపుకు ఇచ్చి ఇంటివస్తూ దారి మధ్యలో రాంనగర్ సర్కిల్లో నా మిత్రుడు శ్రీనివాసులతో మాట్లాడుతున్నానన్నారు. ఆ సమయంలో అటువైపు కారులో వైసీపీ మాజీ వైస్ చైర్మన్ చం దమూరినారాయణరెడ్డి, ఆయన బంధువు మల్లికార్జునరెడ్డిలు వచ్చారు. బైకు ఉన్న నన్ను దారి ఇవ్వాలని హుకుం జారీ చేశారు. పక్కన దారి ఉంది కదా వెళ్ల వచ్చుకదా అని అనడంతో ఒక్కసారిగా కారులో నుంచి దిగి కత్తితో తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. 2019 ఎన్నికల నుంచి టిడిపి మద్దతుగా ఆ పార్టీ గెలుపు కోసం చురుగ్గా పనిచేస్తున్నానన్న తనపై కక్ష పెంచుకున్నారన్నారు. గతంలో కూడా వార్డులో ఉండకూడదని బెదిరించారని మున్సిపల్ ఎన్నికల్లో కూడా పాల్గొనకుండా బెదిరించారన్నారు. టిడిపిలో చురుగ్గా పాల్గొన్నందుకే తనపై కక్ష పెంచుకొని దాడులకు పాల్పడుతున్నారని బాధితుడు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు సందారాఘువ, కొత్తపేట ఆది, జింకాపురుషోత్తం, బీజేపీ నాయకులు హరీశ్ తదితరులు ఆస్పత్రికి చేరుకుని జరిగిన సంఘటన పై ఆరాతీశారు. ఆదైర్యపడకు దైర్యంగా ఉండాలని నీకు కూటమి ప్రభుత్వం అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు. బాదితుడు పిర్యాదు మేరకు మల్లికార్జునరెడ్డి, అతనిని ప్రోత్సహించిన చందమూరి నారాయణరెడ్డిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలి

**-కళాజ్యోతి సర్కిల్లో కార్మికులు నిరసన**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆరునెలలుగా పెండింగ్లో ఉన్న తమ వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు మోకాళ్లపై కుర్చుని గడ్డితింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు స్వచ్ఛభారత్ కార్మికులు సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తూకాలేజ్ సర్కిల్ మీదుగా కళాజ్యోతి సర్కిల్కు చేరుకుని అక్కడ మోకాళ్లపై కుర్చుని గడ్డితింటూ వినూత్న నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భం గాసీఐటీయూ మండల కన్వీనర్ 5 జేవీరమణ, కన్వీనర్లు అయూఖ్ ఖాన్‌బీఆదినారాయణలు మాట్లాడుతూ.. 2019లో కేంద్ర ప్రభుత్వం పాఠశాలలో పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ పేరుతో మహిళలను నియమిం చారన్నారు. పారిశుద్యకార్మికులకు స్వచ్ఛభారత్ అనే పేరు తప్పా వారి జీవితాఅలు ఎటువంటి ఎదుగుదల లేకుండా ఉందన్నారు. వారితో వెట్టి చాకిరి చేయించుకుం టూ వారికి కేవలం నెలకు రూ. 6వేలు వేతనాలు ఇస్తూ వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులకు గురిఅయ్యేవిధంగా ప్రభుత్వాల జీఓలు ఉన్నాయన్నారు. మ ఖ్యంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంప్రతి కార్మికురాలికి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని, వారికి ఉద్యోగభద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు నాగవేణి, లక్ష్మీదేవి, లక్ష్మి, వరలక్ష్మి, అంజనమ్మ, వెంకటలక్ష్మీ, పరియాణ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని వారి భవిష్యత్తు దృశ్య రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచన చేయాలని రాష్ట్ర ,సిఐటియు ,భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు నారంపల్లి రమణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణ రావు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు శ్రీ సత్య సాయి జిల్లాలోనే లక్ష మందికి పైగా ఉన్నారని జిల్లాలో పనులు లేక బెంగళూరు చెన్నై నగరాలకు వేలాది మంది కార్మికుల వలసలు వెళ్తున్నారని దీనికి ప్రధాన కారణం మన రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో సంక్షేమ బోర్డర్ నిర్వీర్యం చేశారని ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడంతో నిర్మాణ రంగం కుదేలు అయిందని అన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలో నిర్మాణ కార్మికులకి మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుకను ఉచితంగా ఇస్తామని వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల్లో అమలు చేస్తామని వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని చెప్పారు కానీ మూడు పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం దాదాపు 120 రోజులు కావస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూతన ఇసుక పాలసీ తీసుకొచ్చామని ఇసుకను ఉచితంగా అందిస్తామని ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఆచరణలో గత ప్రభుత్వంలో ఏ విధంగా ఇసుక రేటు ఉందో ఇప్పుడు అదే విధంగా ఉందన్నారు సంక్షేమ బోర్డు నుంచి సంక్షేమ పథకాలు ఊసే ఎత్త లేదన్నారు రాష్ట్రంలో 30 లక్షల మంది దాకా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిర్మాణ కార్మికులు ప్రధాన బాధ్యత పాత్ర ఉందని ప్రభుత్వం గుర్తించాలని ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న క్లైములకు నగదు మంజూరు చేయాలని దిష్టిబొమ్మలు లాగా ఉన్న లేబర్ ఆఫీసుల్ని నిర్మాణ కార్మికులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కొత్త లేబర్ కార్డుల మంజూరు కార్యక్రమం చేపట్టాలని తదితర డిమాండ్లతో అక్టోబర్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలకు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని సత్యసాయి జిల్లాలోని అన్ని రకాల నిర్మాణ కార్మికులు తో పాటు ఇతర సంఘాలు ఇండిపెండెంట్ సంఘాల వారు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, అధ్యక్షులు రామకృష్ణ, సహాయ కార్యదర్శి రంగప్ప, నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మహిళా నాయకురాలు స్వర్ణలత, మండల నాయకులు నాగభూషణ, రవి, గోరంట్ల మండల నాయకులు కిరణ్, సురేష్, రామంజి, పెనుకొండ మండల నాయకులు మధు, రొద్దం మండలం నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### టింబక్టు కలెక్టివ్ సంస్థచే

# పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుండి మహిళలు, రైతులు, వికలాంగులు, పిల్లల, పర్యావరణం, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతున్నది. పర్యావరణం లో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతున్నది. అదే విధంగా గ్రామ ఉమ్మడి వనరు అయినటువంటి నీటి వనరుల మరమ్మత్తులు మరియు సేంద్రియ వ్యవసాయం నిర్వహణ చేస్తున్నది. ఈ కార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయతీ లలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరుగుతుంది. చెన్నేకొత్తపల్లి మండలం లోని గువ్వల గొంది పల్లి,ముష్టికోవెల, సుబ్బరాయుని పల్లి ,కనుముక్కల గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది.
ఈ కార్యక్రమం లో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం లోని గువ్వలగొంది పల్లి గ్రామంలోని పచ్చి రొట్టి విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది, ఇందులో 21 రకాలు పంచడం జరిగింది. 35మందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్ మరియురాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.రవి ,సేంద్రియ వ్యవసాయ కోర్డినేటర్ సన్నప్పయ్య, కల్చరల్ కోఆర్డినేటర్ ఉక్కడం రవి ,కార్యకర్తలు నారాయణ స్వామి , కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ మరియు గ్రామ సంఘ లీడర్లు మరియు సభ్యులు, డైరెక్టర్లు, గ్రామ రైతులు, గ్రామస్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

**-బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం, దిగువ గంగంపల్లి తండాకు చెందిన భార్యాభర్తలు దాశరథి నాయక్, దేవి భాయ్ ఆదివారం పిడుగుపాటుతో చనిపోయారు. వీరికి సంబంధించిన 2ఆవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్ నాయక్ కూడా గాయపడడం జరిగింది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ వారికి భరోసా ఇవ్వడం జరిగింది. అంతేకాకోకుండా వారి హెల్త్ పరంగా విద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి హెల్త్ పరంగా కూడా ఆదుకుంటామని వివరంగా చెప్పి ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, పూల గంగాధర్, పూల తుకారం, లక్ష్మీనరసి, శంకర, షబ్బీర్, ముంతాజ్, లక్ష్మీదేవి, రామాంజమ్మ, వెంకటాచలము, గుంటిపల్లి, చంద్ర, వానవోలు బాలకృష్ణ, లక్ష్మీదేవి, రామాంజమ్మ, వెంకటాచలం, గుంటుపల్లి చంద్రబాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో జీనంవాండ్లపల్లి అంగన్వాడి కేంద్రం నందు కొండాపురం, మందలపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార మాసోత్సవాలు ముగింపు వేడుకల్లో సోమందేపల్లి ప్రాజెక్టు సీడీపీఓ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ను ఆమె సందర్శించారు. ఈ సమావేశానికి హాజరు అయిన గర్భవతులు, బాలింతలు, తల్లులకు పౌష్టికాహారం తీసుకోవడం పై అవగాహన కల్పించారు. మన గ్రామంలో దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు మన రోజూ వారి ఆహారం లో తీసుకోవాలని వాటి ప్రాముఖ్యతను వివరించారు. బియ్యాన్ని కాకుండా మన ఆహారంలో అన్ని రకాల చిరు ధాన్యాలను తీసుకోవాలని వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి మరియు కొండాపురం, మందలపల్లి సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. సిడిపిఓ అనురాధమ్మ గోరంట్ల మండలంలోని జీనంవాండ్లపల్లి, మల్లెల, రాగిమాకులపల్లి అంగన్వాడి సెంటర్లను సందర్శించారు. వీరి వెంట కొండాపురం సూపర్వైజర్ నాగరాణి వున్నారు.

# ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి

**- డిఆర్ఎంకు వినతిపత్రం అందజేత**



**గుంతకల్లు అర్బన్, మేజర్‌న న్యూస్ :** గుంతకల్లు రైల్వే డిఆర్ఎంను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్ లు కలిసి రైల్వే ట్రైన్స్ మరియు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ మాట్లాడుతూ ధర్మవరం నుండి మచిలీపట్నం (ట్రైన్ నెం. 17216) ధర్మవరంలో సాయంత్రం 5-30 ని.లకు బయలుదేరి మచిలీపట్నంకు మరుసటి రోజు ఉదయం 9-15 గంటలకు చేరుతుంది. ఈ ట్రైన్ గుంటూరు నుండి విజయవాడ 32 కి.మీ మాత్రమే ఉండగా గుంటూరు కు ఉదయం 4-15కు వచ్చి విజయవాడకు 6-20 ని.లకు చేరుతుంది. ఈ మధ్య ప్రయాణం 2 గంటలు తీసుకొంటున్నది. ఇక కొండాపూర్కు రాత్రి 7-44 ని?లకు వచ్చి 8-55ని.లకు ఎర్రగుంట్లకు చేరుతుంది. ఈ మధ్య 41 కి.మి. ఉంటే గంటా 10 నిమిషాలు ప్రయాణం చేస్తున్నది. అందువలన 17216 రైలును వృథాసమయాన్ని తగ్గించవలసినదిగా కోరుచున్నామన్నారు. అనంతపురం రైల్వే స్టేషన్లో ఒక లిఫ్టు మాత్రం 4 నెంబరు ప్లాట్ ఫాంలో ఉన్నది. ఇక తక్కిన ప్లాట్ ఫారాల యందు లిఫ్టులు ఎస్కలేటర్లు లేనందు వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే అన్ని ప్లాట్ ఫారాలలో లిఫ్టులు ఎస్కలేటర్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము. అని వివరించడం జరిగింది. రైల్వే డిఆర్ఎం సిపిఐ పార్టీ ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించి వెంటనే ఉన్నత అధికారులకు సిపిఐ ఇచ్చిన సమస్యలను వివరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ మరియు సిపిఐ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితం

# ఆనందంగా గడపాలి

**-ఘనంగా సబార్డినేట్ తిప్పయ్య పదవీ విరమణ కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన తిప్పయ్య తన శేష జీవితంలో ఆనందంగా గడపాలని ఎంపీడీవో రామచంద్ర, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాములు, ఎంఈఓ ఈశ్వరప్ప, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, మాజీ ఎంపీపీ సుంకర రత్నమ్మ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో సబార్డినేట్ తిప్పయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తిప్పయ్య నిబద్ధత, నిజాయితీ తో ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించినట్లు గుర్తు చేశారు. విధుల్లో భాగంగా ఆయన ఎప్పుడు అజాగ్రత్త, నిర్లక్ష్యం, అలసత్వం లాంటివి ప్రదర్శించలేదని కొనియాడారు. గతంలో కొట్టాలపల్లి, విడపనకల్ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించినట్లు చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గా బదిలీపై వచ్చినట్లు తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాలు కాలం ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించడం గర్వనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పనిసరి అని చెప్పారు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగా అందరి చేత ప్రశంసలు అందుకోవడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. తిప్పయ్య పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని, ఆయన జీవితం ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాలతో, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ రవీంద్ర, పంచాయతీ కార్యదర్శులు రమణ కుమార్, రాఘవేంద్ర, బాల వెంకటేశులు, వశికేరి మహేష్, గౌతమి, ఎగువ శ్రేణి సహాయకురాలు శారద, సిబ్బంది హరినాథ్, అరుణ్, ఆదినారాయణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి వస్తే తక్షణమే నిత్యావసరాల ధరలను నియంత్రిస్తామని చెప్పిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు గడచినా ఆ దిశగా చర్యలు చేపట్టలేదని తక్షణమే నిత్యావసరాల ధరలను నియంత్రించాలని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు నిత్యవసరాలు, కూరగాయలను కొనలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికీ వంటి నూనె ధరలు అమాంతం పెంచడం దుర్మార్గపు చర్యగా విమర్శించారు. నిత్యావసరాను కొనాలంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. తక్షణమే నిత్యావసరాల ధరలతో పాటు వంట నూనె ధరలను తగ్గించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. సంబంధిత వినతి పత్రాన్ని తహశీల్దార్ ఎస్. మహాబూబ్బాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, వీరాంజనేయులు, రవికుమార్, హనుమంతు, శ్రీనివాసులు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం..

**-మండల స్థాయి ఆర్ట్ ఫెస్టివల్ వక్తల పిలుపు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని మనం జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు వక్తలు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం మండల స్థాయి వేస్ట్ ఆఫ్ హార్ట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ప్లాస్టిక్ వాడకం చాలా ప్రమాదకరమని దానివల్ల చాలా అనర్థాలు జరుగుతున్నాయని, ప్రతి విద్యార్థి ప్లాస్టిక్ ను వాడకం నిషేధిస్తూ తమ కుటుంబాల్లోని పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ 2024 లో భాగంగా మండల కేంద్రంలో మండల స్థాయిలో వ్యర్థపదార్థాల ద్వారా కళాకృతుల తయారీ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ కళాకృతులను ప్రదర్శనలో ఉంచారు. అంగన్వాడి ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత మరియు శానిటరీ వర్కర్స్ కు అన్ని ప్రభుత్వశాఖల సంక్షేమ పథకాల గురించి తెలియజేసిన అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహబూబ్ బాషా, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ పి నాగేంద్ర, మహిళా పోలీస్ సౌభాగ్య, విద్యార్థులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేశ్ కుమార్



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి పోలీసు స్టేషన్ నూతన ఎస్ఐ సురేష్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నభిరసూల్ బొమ్మనహాల్ బదిలీ కావడం జిల్లా అధికారులు ఆదేశాల మేరకు గుంతకల్లు రూరల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్ గుత్తి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్కా, పేకాట అసాంఘికకరమైన చట్టవ్యతిరేకమైన పనులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావలే కానీ ఘర్షణలు చేసుకోకూడదని అన్నారు.

## పంచాయితీ రాజ్ మండల ఇంజనీరుగా రవీంద్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ మండల ఇంజనీరుగా రవీంద్ర ఉరవకొండకు బదిలీపై వచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఇంజనీరుగా రవీంద్ర బాధ్యతలు తీసుకున్నారు. ముదిగుబ్బ మండలం నుంచి రవీంద్ర ఉరవకొండకు బదిలీపై వచ్చారు. ఎంపీడీవో రామచంద్ర, పరిపాలన అధికారి జయరాములు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది మండల ఇంజనీర్ రవీంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు.

## అభ్యాస పత్రాన్ని అందుకున్న పూజారి వినయ్ కుమార్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చకునిగా పనిచేస్తున్న వినయ్ కుమార్ శ్రీశైలంలోని వేద పాఠశాల గురువులచే అభ్యాస ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అభ్యాస ధ్రువీకరణ పత్రం అందుకున్న అర్చకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీశైలం వీరశైవ గురుకులం వేద పాఠశాలలో శ్రీకృష్ణ యజుర్వేదంలో అర్చక ప్రవేశ లో వర ప్రవర కోర్సులు 2014 నుండి 2020 వరకు పూర్తి చేసినట్లు తెలిపారు. వీర శైవ ఆగమం ప్రకారం అభ్యాసన ధ్రువీకరణ పత్రం వేద పాఠశాల గురువు శ్రీ మల్లికార్జున స్వామిచే అభ్యాసన పత్రాన్ని అందుకున్నామని తెలిపారు. అభ్యాస ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న అర్చకులు జంగం వినయ్ కుమారును శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు నాగభూషణం, కర్ణాటక సుబ్రమణ్యం, సుధాకర్, ప్రకాష్, గురుస్వాములు, తిమ్మప్ప, నాగప్ప, చిక్కన్న తదితరులు అభినందించారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ ఉద్యమబాట..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈరోజు జిల్లా విద్యాశాఖ కలిసి ఉద్యమ కార్యచరణనోటీసు ఇవ్వడం జరిగిందని ప్రధాన కార్యదర్శి లింగమయ్య తెలిపారు. సోమవారం డీఈవో వరలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగి సుమారు 10 సం.లు కావస్తున్నప్పటికీ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యా యులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు ఇవే విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు మాత్రం వర్తించక పోవడం అన్యాయమన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరు. 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ లను ఇవ్వలేదు. ప్రమోషన్లు, బదిలీలు కూడా రెగ్యులర్ జరగడం లేదన్నారు. ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు ఆర్బన్ ఎంయిఓ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయని, జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించు కునేందుకు గానీ అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా అవి పరిష్కారానికి నోచుకోక పోవడం వల్ల మున్సిపల్ టీచర్ల ఆందోళన రోజు రోజుకూ తీవ్రమవుతున్నదన్నారు. ఈ నేపథ్యంలో వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్యాచరణ చేపట్టాలని యుటీఎఫ్ నిర్ణయించిందన్నారు. ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్జీటీ, పండిట్, పియిటి పోస్టులను అప్ గ్రేడ్ చెయ్యాలి. నవంబర్లో గా అప్గ్రేడెడ్ పోస్టులలో మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి, మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారిని ఆర్బన్ ఎంయిఓలుగా నియమించాలి. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలి. మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు రేపట్టాలి. మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలి. అక్టోబర్ 2 న మున్సిపాలిటీలలో సత్యాగ్రహ దీక్ష మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 17న డిఇఓ కార్యాలయాల వద్ద సత్యాగ్రహ దీక్ష, అక్టోబర్ 24 న డైరెక్టరేట్ వద్ద 24 గం. ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కాబట్టి, ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయుల ఆందోళన తీవ్రతరం కాకముందే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు వివిధ మండలాల నాయకులు కొండప్ప చంద్రమోహన్ సిద్దన్న పాల్గొన్నారు.

# డీఈఓ అక్రమాలకు అంతే లేదా?

**- సమగ్ర శిక్ష లోని సెక్టోరియల్ పోస్టుల ఇంటర్వ్యూలు క్లోజింగ్ డే రోజునా..**

**- ఫిల్టర్ చేయడానికా.. అయినవారికి పోస్టింగులు ఇవ్వడానికా..!**

**- బదిలీ ఉత్తర్వులు వచ్చేలోపలే దందా ముగించుకోవాలనా -నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** డిఇఒ అక్రమాలకు అంతే లేదా! అంటూ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష లోని సెక్టోరియల్ పోస్టుల ఇంటర్వ్యూలు క్లోజింగ్ డే రోజునా! ఇదెక్కడి చోద్యం! అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 10:30 నిమిషాలకు ఇంటర్వ్యూలకు రండని పలువురికి పిలుపు వచ్చింది. మరి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు అని వారికి సమాచారం ఇచ్చారు. దూర ప్రాంతం వారు క్లోజింగ్ డే కావున ఎలాగో రాలేరు.ఫిల్టర్ చేయడానికా!.. అయినవారికి పోస్టింగులు ఇవ్వడానికా! ఇన్ని రోజులు లేనిది అంత ఆత్రంగా క్లోజింగ్ డే రోజున ఇంటర్వ్యూలు పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఇందులో ఆమ్యామ్యాలు తీవ్రంగా జరగాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. బదిలీ ఉత్తర్వులు వచ్చేలోపలే దందా ముగించుకోవాలనా అంటూ ఉపాధ్యాయ లోకం వాపోతోందన్నారు. నోటి పేకేషన్లో ఇచ్చింది ఏంటి! ఇప్పుడు జరుగుతున్నది ఏంటి! నోటిఫికేషన్ కు భిన్నంగా ఇప్పుడు సాంకేతిక అర్హతలను అడగడంలో, రిజెక్ట్ ఆంతర్యం ఏమిటి అన్నారు.వెరిఫికేషన్ జాబితా బహిర్గతం చేయాలి . దేనికోసం రిజెక్ట్ చేశారో బహిర్గతం చేయాలన్నారు. ఇంటర్వ్యూలు పోస్ట్ పోన్ చేసి మూడో తేదీ ఇంటర్వ్యూలు జరపాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పర్సనల్ వెరిఫికేషన్ అప్పుడు లేకుండా వెరిఫికేషన్ ముగిసిన అనంతరం సర్వ శిక్ష కు సంబంధంలోని వ్యక్తులను తీసుకొని వెళ్లి వెరిఫికేషన్ చేయించడంలోని అంతర్యం , మతలబు ఏమిటని ప్రశ్నించారు . అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో అక్కడ ఉన్న అధికారులు కంప్యూటర్ నాలెడ్జి కు సంబందించిన సర్టిఫికెట్ అడగలేదు. కాబట్టి ఆ సమయంలో కంప్యూటర్ సర్టిఫికెట్ ని ఇవ్వలేదు. కానీ కంప్యూటర్ (పిజి డిసిఎ ) సర్టిఫికెట్ ఉన్నా అడగలేదు కాబట్టి ఇవ్వబడలేదు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసిన రోజున అన్ని అర్హతలు ఉన్నాయి మీ అప్లికేషన్ ఓకే అయిందని పరిశీలకులు చెప్పారు. ఆ తరువాత కొన్ని రోజులకు డీఈవో వరలక్ష్మి అప్లై చేసిన అభ్యర్థులు లేకుండా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అర్హతలు ఉన్న వారిని కూడా అనర్హత చేయడం జరిగిందని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

ఏమి కారణం అని అడగ్గా మీకు కంప్యూటర్ నైపుణ్యం లేదు కాబట్టి మిమ్మలిని రిజెక్ట్ చేసామని చెప్తున్నారు. నోటిఫికేషన్ లో లేని అంశాలు ఇప్పుడు కావాలని అడగటం ఎంత మాత్రం సమంజసం అని ప్రశ్నిస్తే కావలిస్తే కలెక్టర్కు చెప్పుకో పోండని వచ్చిన వారిపట్ల ఎపిసి దురుసుగా ప్రవర్తించడం శోచనీయంగా పేర్కొన్నారు. రేపటి రోజు జరిగే ఇంటర్వ్యూ లను రద్దు చేసి , జాబితాలో బహిరంగపరిచి భాదితులకు న్యాయం చేయాలని , అక్టోబర్ మూడవ తేదీన పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోందన్నారు.



వరద బాధితుల సహాయార్థం కేయం షకిల్ షఫీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముత్తవలీల సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఉబేదుల్లా సాహెబ్, కోశాధికారి సయ్యద్ తాజ్ బాబా సాహెబ్ లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబును కలిశారు. రూ. 7,86,000 విలువచేసే చెక్ ను వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్కు అందించారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీ భావం తెలుపుతూ.. శ్రీనివాస నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన దీపారాధన కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి పాల్గొని, తన సంపూర్ణ సంఘీభావం తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణకు అధినేత పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తామని జయరామిరెడ్డి పేర్కొన్నారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



# బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండలం లోని శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇటీవల జరిగిన బదిలీలలో ఇతర మండలాలకు బదిలీ కావడం జరిగింది. బదిలీ అయిన ఉద్యోగులను సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు దృశ్యా లవులతో ఘనంగా సత్కరించారు. బదిలీ అయిన అధికారుల్లో తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శకుంతల, పంచాయతీ కార్యద ర్శులు రమణప్ప నాయుడు, శకుంతల, దివ్య నాగేశ్వర్ రెడ్డి ఇతర అధికారులు బదిలీ అయ్యారు. ఎంపీపీ తో పాటు పలువురు మాట్లా డుతూ మండలంలో ఆయా శాఖల అధికారులు తమ బాధ్యతలను సక్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయడం జరిగిందని, మండలంలో వారు అందించిన సేవలు ప్రజలకు గుర్తిండి పోతాయన్నారు. ముఖ్యంగా ఎంపీడీవో శకుంతల చేసిన సేవలు అమోఘం అంటూ కొనియాడారు. మండల ప్రజలకు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కారానికి విష్ చేశారని వివరించారు. వారు బాధ్యతలు చేపట్టే ఇతర ప్రాంతాలలో సైతం అలాగే సేవలందిం చాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయ ణస్వామి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ లక్ష్మి, ఎంఈఓ తిరుపాల్ నాయ క్, వ్యవ సాయ అధికారిణి భారతి, హార్టికల్చర్ అధికారిని ధరణి, కార్యదర్శులు నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, నరేష్, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ విశ్వేశ్వర, పశు వైద్య శాఖ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు విధిగా కేవైసీ చేయించుకోవాలి - అధికారి చెన్నారెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి వేములపాడు గ్రామము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణం యందు పిఏ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విధిగా కేవైసీ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం రికార్డులలోని వివరాలు కంప్యూటర్ లో నిక్షిప్తం చేస్తున్నట్లు, అందువలన రైతులు తమ ఆధార్ కార్డు నకలు, పట్టా పాసు పుస్తకం. నకలు వన్ బి అడంగల్, ఫోన్ నెంబర్, నామిని వివరాలు, మూడు ఫోటోలు సంఘం కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో మహేంద్ర, సిబ్బంది శేఖర్ రెడ్డి, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పరిగి వేణుగోపాల్ రావు



పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల పరిధిలోని నలభై హౌసేస్ కాలనీకి చెందిన సంజీవరాయప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిగి వేణుగోపాలరావు తిరుమల నగర్ సిబ్బంది ద్వారా దహన సంస్కారాల కోసం రూ.5000లు ఆర్థిక సాయం అందించారు.

# పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య



తనకల్లు, మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల మంద లించారని పురుగుల మందు తాగి వెంకట రమణ నాయక్ (23) సోమవారం మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలకెళితే... మండలంలోని బీమ్లా నాయక్ తాండకు చెందిన వెంకటరమణ నాయక్ తల్లిదండ్రులు కొనిచ్చిన కొత్త మొబైల్ ను తాకట్టు పెట్టి, వ్యసనాలకు ఖర్చు చేయడంపై తల్లిదం డ్రులు మందలించి, నీ పద్ధతి మార్చు కోవాల ని హెచ్చరిం చడంతో మనస్తాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108లో కదిరి ప్రభుత్వ ఆసు పత్రికి, మెరుగైన వైద్యం కోసం అనంత పురం ఆస్పత్రికి తరలించి గా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధు వులు తెలిపారు. మృ తుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు.

# సిపిఐతో వడ్డే ఉప్పు శ్రీనాథ్‌కు సంబంధం లేదు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని పాత ఊరు రాణి నగర్ లో నివాసముంటున్న వడ్డే,ఉప్పు శ్రీనాథ్ కు సిపిఐ పార్టీతో సంబంధంలేదనీ, ప్రాథమిక సభ్యత్వం కూడా లేదని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ ప్రధాన కార్యాలయంలో నగర సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాణి నగర్ లో వడ్డే ఉప్పు శ్రీనాథ్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ లో కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమ్మన్నారు. సిపిఐ పార్టీ కార్యకర్తలు ఎవరు రాణి నగర్ నుంచి బిజెపి పార్టీలో చేరలేదన్నారు. వడ్డే ఉప్పు శ్రీనాథ్ తండ్రి, వారి సోదరుడు సిపిఐ పార్టీల్లో సభ్యత్వం ఉందని వడ్డే ఉప్పు శ్రీనాథ్ కు పార్టీ సభ్యత్వం కూడా లేదన్నారు. బయట వ్యక్తులను తీసుకొని వచ్చి బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు సంధిరెడ్డి శ్రీనివాసులు సిపీఐ పార్టీ గురించి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. రాణి నగర్ పదో డివిజన్ స్వాతంత్ర సమరయోధుడు ఐదుకల్లు సదాశివన్ గారి ,సతీమణి ఐదుకల్లు రాజమ్మ పేరు మీద గత 50 సంవత్సరాల కిందటే కాలనీ వెలిసింది అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎటువంటి పాత్ర లేనివారు, స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయకుండా బ్రిటిష్ పాలకులకు ఊడిగం చేసిన ఆర్ఎస్ఎస్ అని పేర్కొన్నారు. సిపిఐ పార్టీని విమర్శించే నైతిక హక్కు బిజెపికి లేదు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సెంట్రల్ పార్క్, ఆర్టీసీ , నగరంలో పలు ప్రాంతాలలో మునిసిపల్ కార్పొరేషన్కు సంబంధించి కోట్లాది రూపాయలు విలువగల భూములు కబ్జాకు గురి అయిన అన్నారు. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మూర్తి ఆధ్వర్యంలో సెంట్రల్ పార్క్ వద్ద ఒకటిన్నర ఎకరా భూమిని సర్వే చేయించడం జరిగిందన్నారు. ఇంతవరకు సర్వే వివరాలను బయటికి ప్రకటించలేదన్నారు. శ్రీనగర్ కాలనీలో మున్సిపాలిటీకి సంబంధించి 353 సర్వే నెంబర్ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు కబ్జా చేశాడు అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి, ప్రజా ప్రతినిధులు దృష్టి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. వారు ఎటువంటి చర్యలు చేపట్టకపోతే స్థలాలను పేద ప్రజలకు అందే విధంగా సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, అల్లిపీరా, రాణి నగర్ డివిజన్ కార్యదర్శి బీరువాల సూరి,ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు దీపోత్సవం కార్యక్రమం



**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు వుల కొవ్వు , ఫిష్ ఆయిల్ వంటి అవ శేషాలు ఉన్నటువంటి కల్తీ నెయ్యిని వినియోగించి కోట్లాది మంది శ్రీ వారి భక్తుల మనోభావాలను హిందూ సాంప్రదా యాలను అగౌరవ పరిచే విధంగా వ్యవ హరించిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , ఈ ఓ ధర్మారెడ్డి చేసిన అపా చారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కదిరి పట్టణంలో శివా లయం ప్రాంగణంలో దీపోత్సవం కార్య క్రమం కదిరి జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయ కులు, కార్య కర్తలు ,వీరమహిళలు, భక్తులు ఈ దీపోత్సవంలో పెద్ద ఎ త్తున పాల్గొనడం జరిగింది. వారూ మాట్లాడుతూ వైసిపి నాయకులు జరిగిన అపాచారాన్ని ఖండిం చి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సనా తన ధర్మ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయక్షిత్త దీక్షకు మేమంతా మతాలకు, కులాలకు అతీతంగా సంఘీభ వాన్ని మద్దతు తెలియజేస్తున్నాము. పవన్ కళ్యాణ్ దీక్ష అక్టోబర్ నెల 3 వ తేదీన తిరుమలలో విరమిస్తారని అప్ప టివరకూ మద్దతుగా రేపటి దినం మంగ ళవారం పట్టణంలోని వెలసిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర దేవస్థానం నందు నమో నారాయణ మంత్ర పఠనం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కదిరి టౌన్ అద్యక్షులు చలపతి, నాయకులు రవికుమార్, రమణ, శ్రీనివాసులు, ప్రతాప్, రాజారాం, రఘు, సోమశేఖర్, అంజిబాబు, గంగరాజు, సరస్వతీ,నాగమణి, నాగరాజు, పులగం పల్లి రాజా,తదితర నాయకు లు కార్య కర్తలు, వీరమహి ళలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు అపురూప కానుక

**- కలెక్టర్ చిత్రపటాన్ని పెన్సిల్ తో గీసిన 10వ తరగతి బాలిక - కలెక్టర్ కి చిత్రపటాన్ని అందించిన బాలిక నవ్యశ్రీ..**
**- బాలికను అభినందించిన కలెక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్** :రాయదుర్గం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పి.నవ్యశ్రీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వారి చిత్రపటాన్ని పెన్సిల్ తో గీసింది. సదరు జిల్లా కలెక్టర్ వారి చిత్రపటాన్ని సోమవారం నగరంలోని ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న డిఆర్డిఏ-వెలుగు కార్యాలయంలోని పిడి ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,కు బాలిక అందజేసింది. తన చిత్రపటాన్ని చూసి పెన్సిల్ తో చాలా బాగా గీయడం జరిగిందని బాలికను జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగింది. భవిష్యత్తులో ఉన్నతంగా చదువుకోవా లని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా బాలిక మాట్లాడుతూ పెన్సిల్ తో బొమ్మలు గీయడం నేర్చుకుంటున్నానని, జిల్లా కలెక్టర్ వారి చిత్రపటాన్ని గీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వరలక్ష్మి, రాయదుర్గం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం జయప్రద, టీచర్ భాగ్యలక్ష్మి, బాలిక తండ్రి నరసింహులు, తల్లి వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో, నవంబర్ 5న విజయవాడలో జరిపే 50 ఏండ్ల పి డి ఎస్ యు అర్ధ శతాబ్ధోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలో రామయ్య కాలనీలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఉమేష్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పీ డీ ఎస్ యూ విద్యార్థి ఉద్యమం ద్వారానే అనేక హక్కులను సాధించామన్నారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై పిడిఎస్యు పోరాట ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6 గంటల్లోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్మెంట్ ఫీజులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయి అన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, కోల శంకర్, స్నేహలత, మారోజు వీరన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలో, నవంబర్ 5న విజయవాడలో జరిగే సభలును విజయవంతం కావాలని సభ స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం, సమ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, కోశాధికారి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీహరి, ఉదయ్, మహేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## నల్లచెరువు ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు నూతన ఎస్సైగా మక్బుల్ భాష సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరిం చారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై తీసుకుం టామని, ప్రజలు ఇటువంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్టేషన్కు విచ్చేసి వారి పరిష్కా రానికి కృషి చేస్తానని, కార్యక్రమాలు నిర్వ హించే వారి సమాచా రం తనకు అందిం చాలని అన్నివేళలా అందుబాటులో ఉంటూ కృషి చేస్తారని ప్రజలు సహకరించా లని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ ఆరోగ్యం మహిళల చేతిలోనే..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండడం అనేది మహిళ చేతుల్లోనే ఉందని సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. అనంతపురం రూరల్ -5 సెక్టార్ పరిధిలోని సత్యదేవ నగర్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంతపురం రూరల్ ప్రాజెక్టు సిడిపిఓ ధనలక్ష్మి, సూపర్వైజర్ జయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన చేపట్టి, తర్వాత పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ పౌష్టికాహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరూ కూరగాయలతో పాటు మునగ, తోటకూర, బచ్చలి కూర, గోంగూర వంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, రక్తహీనతను అధిగమించాలని సూచించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తల్లులకు సూచించారు . ఎన్నో వ్యాధులను ఎదుర్కొనే శక్తి ముర్రు పాలలో అధికంగా ఉంటుందని తెలిపారు. బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా పాలు అందించాలన్నారు. వీలైనంతవరకు అంటే రెండు సంవత్సరాల వరకు కూడా పాలు ఇవ్వవచ్చని చెప్పారు. సి విటమిన్ అధికంగా ఉండే నిమ్మ, ఉసిరి, నారింజ, దానిమ్మ, జామ వంటివి తీసుకోవచ్చని తెలియజేశారు. గర్భిణులకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభావతి, శంకరమ్మ, సరస్వతి , మాధవి, అరుణ, చంద్రకళ, గౌతమి, లక్ష్మీదేవి, లలిత, శకుంతల, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సెక్టర్ మీటింగ్ నిర్వహించారు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిల చెల్లింపులకు మోక్షమెప్పుడు : ఎస్టియు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యా యులకు కొన్ని సంవ త్సరాలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టియు జిల్లా అధ్య క్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యుల సమావేశం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ మొత్తం ఉద్యో గులు దాచుకున్న డబ్బు నుంచి పిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, ఫైనల్ పేమెం ట్స్, ఆర్జిత సెలవుల నగదు చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శిం చారు. పిల్లల చదువు లకు, ఇంటి నిర్మాణానికి, పిల్లల పెళ్లిళ్లకు దాచుకున్న డబ్బు ఉపయోగపడుతుందని ఆశించిన ఉద్యోగు లకు నిరాశ మిగిలిం దని, సమయానికి అందకపోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెల్పారు. సంవత్సరాల తరబడి రావాల్సిన బకాయిల కోసం ఉద్యో గులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. న్యాయ బద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు సంవత్స రాలు తరబడి పెండింగ్లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. డి ఎ, పి ఆర్ సి బకాయిలను చెల్లించాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షు లు రామానుజులు యాదవ్ మాట్లాడు తూ ఆర్జిత సెలవుల బకాయిల చెల్లింపులో సంవత్సరాల తరబడి జాప్యం కారణంగా ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని,



గత రెండు సంవత్సరాల నుండి పెట్టిన ఆర్జిత సెలవులను రద్దుచేసి, కొత్తగా ఆర్జిత సెలవులు పెట్టుకునే అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే ప్రభుత్వం దీర్ఘకాలిక బకాయిల ను విడుదల చేయా లని డిమాండ్ చేశారు. పిఆర్సి ప్రకటన ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని, 117 జీవోను రద్దు చేయాలని,మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పని సర్దుబాటు అసం బద్దాలను తొలగిం చాలని, బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాపులను రద్దు చేయాలని,సిఫారసు బదిలీలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ రమణ నాయక్, శివయ్య, మురళి, సందీప్, గోవర్ధన్ రెడ్డి, రహీం, వెంకటరమణారెడ్డి, రామ్మోహన్, షఫీ పాల్గొన్నారు.

# సచివాలయ ఆరోగ్య కార్యదర్శులను వైద్య ఆరోగ్య శాఖకు కేటాయించాలి

**–ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సచివాలయ ఆరోగ్యకార్యదర్శులు (ఏఎన్ఎం)ల సమస్యల కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యదర్శులు ధర్నా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎంలను సచివాలయం మరియు హెల్త్ డిపార్ట్మెంట్ రెండింటి పరిధిలో పనిచేస్తున్నారన్నారని, కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సెకరెట్రీలను వారి మాత్రు శాఖలకు బదలాయించిందన్నారు,కానీ సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను హెల్త్ డిపార్టుమెంటు కు కేటాయించలేకపోవడం సరైంది కాదని, వెంటనే వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య కార్యదర్శులను విలీనం చేసి ,వారికి పదోన్నతులు ఇవ్వాలని



కోరారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏఎన్ఎంల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీ,నాయకులు విజయ భారతి, తైరాభాను,పద్మావతి,జయలక్ష్మి,మంజులా,సావిత్రి పాల్గొన్నారు.

# సనాతన ధర్మ సంరక్షణకు పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తాం..

**– శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపారాధన...**

**– జనసేన అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టిసి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సనాతన ధర్మం పరిరక్షణకు జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తామని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టిసి వరుణ్ అన్నారు. కలయుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ అయిన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు అనంతపురము జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. జనసేన అధిష్టానం పిలుపు మేరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ మహిళా కన్వీనర్ పెండ్యాల శ్రీలత హాజరయ్యారు. సోమవారం శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి



దేవాలయంలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... సనాతన ధర్మం పట్ల చిత్తశుద్ధి లేని వారిని టిటిడి బోర్డు చైర్మన్లుగా గత ముఖ్య ంంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించిన



కారణంగానే తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీ అయ్యిందన్నారు. ఈ మహా పాపానికి కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తూ సనాతన ధర్మం పరిరక్షణకు కట్టుబడి ఉంటామని టీసి వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధూ, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పురి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, చక్రపాణి, హుస్సేన్, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, కుమ్మర మురళి, జక్కిరెడ్డి పద్మావతి, నగర సహాయ కార్యదర్శులు వల్లంశెట్టి వెంకటరమణ, నెట్టికంటి హరీష్ నారాయణ, ఆకుల అశోక్, మంగళ కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు కలిమిశెట్టి వెంకటేష్, వీరమహిళలు అనసాయ, మంజుల, నాయకులు మధుసూదన్, హరికృష్ణ, హిద్దూ, ప్రసాద్, బళ్లారి అనిల్, గోవర్ధన్ పాల్గొన్నారు.

# చదువుకు దూరమైన పేద విద్యార్థి

**– రెండునెలలుగా తిరుగుతున్నా సీటు కేటాయించని అధికారులు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో 17 మార్కులు సాధించిన గుమ్మగట్ట మండలం కోనాపురంకు చెందిన ఎం.అభిషేక్కు గురుకుల పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్, కణేకల్లు ప్రిన్సిపల్ ఇంత వరకు సీటు కేటాయించలేదు. తాను రెండు నెలలుగా డీసీవో కార్యాలయం చుట్టు, కణేకల్లు పాఠశాలలకు సీటు కోసం తిరిగానని, తమ కళ్ల ముందే మా కుమారుడికి కంటే తక్కువ మార్కులు 12,13 మార్కులు వచ్చిన విద్యార్థులకు సీట్లు ఇస్తున్నారు తప్ప మా కుమారుడికి 17 మార్కులు వచ్చినా మాత్రం సీటు ఇవ్వలేదని ఎం.అభిషేక్ కుమర్ తండ్రి ఎం.మల్లికార్జున వాపోతున్నాడు. తాను కూలీ పనులు చేసుకునే నిరుపేద అని, కనీసం గురుకుల పాఠశాలలో సీటు కేటాయిస్తే తన కుమారుడికి 10వ తరగతి వరకు ఉచితంగా విద్య, వసతి దొరుకుతుందని, మాపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని మల్లికార్జున తెలుపుతున్నాడు. ప్రస్తుతం నా కుమారుడు సొంత ఊరులోని పాఠశాలలో టీసీ తేవడంతో అక్కడ పాఠశాలకు వెళ్లలేక గురుకుల పాఠశాలలో సీటు ఇవ్వకపోవడంతో చదువుకు దూరమయ్యాడని, దయచేసి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మా కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు కేటాయించి న్యాయం చేయాలని మల్లికార్జున కోరుతున్నాడు.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు 200 యూనిట్లు కరెంటు సబ్సిడీని అమలు చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 200 యూనిట్ల కరెంటును సబ్సిడీని మంజూరయ్యే విధంగా జగజీవన్ జ్యోతి పథకాన్ని అమలుపరచాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఎస్సీ కాలనీలోనే ఉంటేనే 200 యూనిట్లు వర్తిస్తామని కరెంటు లైన్ మెన్లు, ఏఈలు చెప్తున్నారని, దీంతో ఎస్సీ,ఎస్టీ ప్రజలు ఆందోళనకు గురౌతున్నారరని కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఏపీ ఎస్సీ సిడీసీఎల్ ఎస్సీకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వం ఇచ్చే 200 యూనిట్లు కరెంటు సబ్సిడీని అమలు చేయాలని, బిల్లులు కట్టమని ఎవరిని డిమాండ్ చేయవద్దని ఎస్ఈకు ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 200 యూనిట్లకు లోపల అర్హులుగా ఎక్కడైనా ఉచిత కరెంటు సబ్సిడీని పొందే అవకాశం ఉంటుందని, విద్యుత్ సర్వీస్ మీటరుకు క్యాస్ట్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని యల్లన్న తెలియజేశారు.

# ఘనంగా టీడీపీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

**మడకశిర, మేజర్, న్యూస్ :** జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కేకును కట్ చేసి



వేడుకలు జరుపుకున్నారు. తన ఆహ్వానం మన్నించి వేడుకలకు వచ్చిన ఎమ్మెల్యే రాజుకు ఆయన పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , పట్టణ మరియు మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, గణేష్, దాసిరెడ్డి, మద్దన కుంటప్ప, కుమార్ స్వామి, జడ్పిటిసి ఉమేష్, భక్తార్ సాబ్, కౌన్సిలర్లు ,టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్

కూడేరు, మేజర్ న్యూస్ : మైక్రో ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ పేర్కొన్నారు. సోమవారం పి. నారాయణపురంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. గ్రామాల్లో రైతులు సాగు సేసిన కంది ఆముదం పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు.



దీంతో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. రైతులకు వెంటనే రైతు భరోసా ద్వారా రైతులకు అందాల్సిన. మొత్తాన్ని రైతుల ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పతకాలు, ఉచిత బస్సు, గ్యాస్ సిలెండరు, తల్లి కి వందనం తదితర పతకాలను వెంటనే అమలు పరచాలన్నారు. గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఆకులేటి మల్లి కార్జున, రైతు సంఘము తాలూకా ఆర్గనైజింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచి నీళ్ల వరప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘము తాలూకా అధ్యక్షులు మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి

**- అనంతపురం రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్** : నగరంలోని ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న డిఆర్డిఏ- వెలుగు కార్యాలయంలో అనంతపురం రెవెన్యూ డివిజన్ స్థాయిలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 205 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న మండల స్థాయి అర్జీలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం ప్రతిరోజు అధికారులు సమయం కేటాయించాలన్నారు. అర్జీదారులు మండల స్థాయిలో తహసీల్దారులను కలిసి సమస్యలు విన్నవించి ఇక్కడికి రావడం జరిగిందని, మండల స్థాయి అధికారులంతా దృష్టి సారించి అర్జీల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అర్జీలను అర్థం చేసుకోవాలని, అర్జీదారునికి ఏం కావాలి అనేది తెలుసుకోవాలని, పరిష్కరించలేకపోతే ఎందుకు సమస్యలు పరిష్కరించలేకపోతున్నారో అర్థమయ్యేలా వారికి వివరంగా చెప్పి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రతి అధికారి ప్రతి వారంలో వారి పరిధిలో ఎలాంటి అర్జీలు పెండింగ్ ఉన్నాయో చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా 3వ స్థలంలో ఉందని, రోజురోజుకు అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరుగుతోందని, అది మరింత పెరగాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా, మండల స్థాయి అధికారులంతా సిన్సియర్ గా ఎఫర్ట్ పెట్టాలన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్, ప్రతి ఆర్డీఓ కార్యాలయం, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజలకు అవసరమైన 100 ముఖ్యమైన సర్వీస్ లకు సంబంధించిన బోర్డులను ప్రదర్శించాలన్నారు. అలాగే నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయాలలో ముఖ్యమైన సేవల వివరాలు ప్రదర్శించాలన్నారు. ఏ



మండలంలో ఎక్కువ సమస్యలు ఉన్నాయో ఆ మండలానికి వచ్చేవారం జాయింట్ కలెక్టర్ వెళ్లడం జరుగుతుందని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్జీల పరిష్కారం సిస్టమేటిక్ మ్యానర్ లో జరగాలని ఆదేశించారు. అక్టోబర్ ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ చేయాలని, ఈ విషయమై మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు అంతా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రజలకు అవసరమైన ముఖ్యమైన 100 సేవలకు సంబంధించిన బోర్డులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, డీఆర్డీఏ పిడి మరియు జడ్పి సిఈఓ ఓబులమ్మ, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సిపిఓ అశోక్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డిపిఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఈవో వరలక్ష్మి, డ్వామా పిడి విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, ఇంచార్జి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ నాగరాజు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్ల నాయక్, తహసీల్దార్లు మోహన్ రావు, వాణిశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం మేజర్ న్యూస్** :అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 122 అర్జీలను ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.